ప్రజాశక్తి

బుధవారం 7 డిసెంబరు 2022 | 8 పేజీలు | ఎన్‌టిఆర్ | కృష్ణా

స్థాయీ సంఘాల సమావేశంలో మాట్లాడుతున్న జడ్‌పి చైర్‌పర్సన్ ఉప్పాల హారిక

దేవినేని అవినాష్ ఇంటి వద్ద గుమికూడిన కార్యకకర్తలు, అనుచరులు

వార్త మెయిన్ పేజీలో

దేవినేని అవినాష్ ఇంట్లో ఐటి సోదాలు

భారీగా స్తంబించిన ట్రాఫిక్
నిరసనకు దిగిన అనుచరులు, కార్యకర్తలు

కృష్ణాజిల్లాను ప్రగతిపథంలోకి తీసుకెళ్లాలి

జడ్‌పి చైర్‌పర్సన్ ఉప్పాల హారిక

ప్రజాశక్తి - కలెక్టరేట్ (కృష్ణా) : ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న అధికారులు సమన్వయంతో జిల్లాను అభివద్ధి పథంలోకి తీసుకువెళ్లాలని కృష్ణాజిల్లా జెడ్‌పి చైర్‌పర్సన్ ఉప్పాల హారిక అన్నారు. జిల్లా ప్రజాపరిషత్ స్థాయీ సంఘాల సమావేశాలు ఆయా స్థాయి సంఘాల ఛైర్మన్ల అధ్యక్షతన మంగళవారం జెడ్‌పి సమావేశ మందిరంలో జరిగాయి. తొలుత భారతరత్న, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 66వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి జడ్‌పి చైర్‌పర్సన్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం చైర్‌పర్సన్ మాట్లాడుతూ అభివృద్ధిలో ప్రజాప్రతినిధులు, ప్రజలు భాగస్వాములు కావాలన్నారు. ఎంతో ప్రాముఖ్యత ఉన్న ఈ సమావేశానికి కొందరు అధికారులు గైర్హాజరు కావడం పట్ల అసంతప్తి వ్యక్తం చేశారు. తొలుత 2వ స్థాయి సంఘ సమావేశం గ్రామీణ అభివద్ధి పై జడ్పీ చైర్ పర్సన్ అధ్యక్షతన జరిగింది. జిల్లా గ్రామీణ అభివద్ధి సంస్థ, నీటి యాజమాన్య సంస్థ, గహ నిర్మాణ సంస్థ, చేనేత జౌళి, ఉపాధి కార్యాలయం, పరిశ్రమల కేంద్ర శాఖల్లో జరిగిన ప్రగతిని అధికారులు వివరించారు. జడ్పీ చైర్పర్సన్ ఉప్పల హారిక కష్ణాజిల్లాలో అమత్ సరోవర్ ప్రాజెక్టు గురించి వివరించాలని కోరగా డ్వామా ప్రాజెక్టు డైరెక్టర్ జివి సూర్యనారాయణ మాట్లాడుతూ మిషన్ అమత్ సరోవర్ పథకం కింద జిల్లాలో 75 చెరువుల అభివద్ధి, పునరుజ్జీవనం లక్ష్యంగా చేసుకున్నట్లు తెలిపారు. కష్ణాజిల్లా లో 25 అమత్ సరోవర్ చెరువులను రూ.140.43 లక్షలతో అభివద్ధి పరుస్తున్నట్లు తెలిపారు. అనంతరం 3వ స్థాయి సంఘం జిల్లా పరిషత్ చైర్ పర్సన్ అధ్యక్షతన జరిగింది. ఖరీఫ్ పంట సాధారణ సాగు 1,82,861 హెక్టార్లని, 2022-23 సంవత్సరానికి 1,65,868 హెక్టార్లలో 1,58,290 రైతులు వరి సాగు చేశారన్నారు. 3,585 హెక్టార్లలో చెరకు పంట సాగు జరిగిందన్నారు. ఎన్టీఆర్ జిల్లా వ్యవసాయ అధికారిణి ఎం విజయ భారతి మాట్లాడుతూ, ఈ ఏడాది వరి పంటను 46,186 హెక్టార్లలో, మొక్కజొన్న పంటను 2,992 హెక్టార్లలో, పెసలు 2,684 హెక్టార్లలో, మినుములు 1,991 హెక్టార్లలో, పత్తి పంటను 39,395 హెక్టార్లలో, మిరప పంటను 18,489 హెక్టార్లలో సాగు చేస్తున్నట్లు వివరించారు. సొంత భూమి కలిగిన 2.25 లక్షల మంది రైతులకు రూ. 4,200 కోట్లు ,19,745 మంది కౌలు రైతులకు రూ.227 కోట్లు

(మిగతా 6లో)

తెగుళ్లబారిన మిర్చి

పొగ మంచుతో తీవ్ర ప్రభావం
ఎకరాకు సగటున లక్ష పైనే పెట్టుబడి
లబోదిబోమంటున్న రైతులు

ప్రజాశక్తి - కంచికచర్ల : మిర్చి పంటకు తెగుళ్ల సోకడంతో ఈ ఏడాది తమకు పెట్టుబడులు కూడా రావని రైతులు లబోదిబోమంటున్నారు. నందిగామ, కంచికచర్ల ప్రాంతాల్లో మిర్చికి తెగుళ్ల సోకాయి. వీటి నివారణకు రైతులు పడుతున్న కష్టం వర్ణనాతీతంగా ఉంది. ఎన్నిసార్లు పురుగు మందులు కొట్టినా ఫలితం లేకుండా పోతోంది. వాతావరణ పరిస్థితులు అనుకూలించకపోవడంతో తెగుళ్ల ప్రభావం ఎక్కువై మొక్కలు పెరుగుదల లోపించి, గిడసబారి కాపుకు రావటం లేదని రైతులు వాపోతున్నారు. వారం రోజులుగా ఉదయం పూట పొగమంచు కమ్మేయటం, పగటిపూట వాతావరణం మంగుగా ఉండటం వల్ల తెగుళ్ల ప్రభావం తీవ్రంగా ఉందంటున్నారు. నందిగామ, చందర్లపాడు, వీరులపాడు మండలాల పరిధిలో సుమారు 5 వేల హెక్టార్లలో, కంచికచర్ల మండలం లో 750 ఎకరాల్లో మిర్చి సాగైంది. తేజ, ఆర్మూరు, తేజస్విని తదితర రకాలను సాగు చేశారు. ఈఏడాది మిర్చి సాగుకు పెట్టుబడులు గతేడాది కంటే పెరిగాయని రైతులంటున్నారు. ఒక్కో మొక్క రూ.1.50 నుండి రూ.2 ధర పెట్టి ఎకరాకు 13 వేల మొక్కలు నాటారు. మిర్చి నారు కొనుగోలుకే ఎకరాకు రూ.25 వేలు దాటిందని రైతులు పేర్కొన్నారు. ఈ ఏడాది ఆగస్టు రెండో వారం నుండి సెప్టెంబర్ మొదటి వారం వరకు పలు దఫాలుగా మిర్చిని సాగుచేశారు. వ్యవసాయ ఖర్చు, మొక్క కొనుగోలు, కూలీలు ఖర్చు, కలుపు ఖర్చు, అరకతోపాటు, ఎరువులు, పురుగు మందుల ఖర్చు మొత్తం ఎకరాకు రూ.లక్ష నుండి రూ.1.20 లక్షలు ఖర్చయిందని, కవులు కలుపుకుంటే మరో రూ.20 వేలు దాటిందని రైతులు వాపోతున్నారు. వాతావరణం అనుకూలంగా ఉంటే ఎకరాకు సగటున 20 నుండి 25 క్వింటాళ్ల దిగుబడి వస్తుంది. అయితే తెగుళ్ల దాడితో దిగుబడి పూర్తిగా తగ్గిపోయే పరిస్థితి ఏర్పడిందని అంటున్నారు. ఆగస్టులో సాగు చేసిన మిర్చి పంటలో మొదటి, రెండో దశ కోతలు మొదలయ్యాయి. ఎకరాకు 2 నుండి 3 క్వింటాళ్లకు మంచి దిగుబడి రావటం లేదని, సెప్టెంబర్ మొదటి వారంలో సాగు చేసిన మిర్చి పంట సరిగా కాపుకు రాలేదని, మొక్కలు గిడసబారాయని రైతులు తెలిపారు. ఈఏడాది చీడ పీడలు, తెగుళ్ల వల్ల ఎకరాకు సగటున 8 క్వింటాళ్ల దిగుబడి కన్నా ఎక్కవ రాదని, తెగుళ్లు తగ్గకుండా ఇలాగే ఉంటే పెట్టిన పెట్టుబడుల్లో సగం కూడా రాక, తీవ్రంగా నష్టపోతామని రైతులు లబోదిబో మంటున్నారు.



తెగులు సోకిన మిర్చి

ఉద్యానవన, వ్యవసాయ శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలి
కౌలు రైతు సంఘం

మిర్చి పంటకు తెగుళ్ల సోకి, దిగుబడులు రాక రైతులు లబోదిబోమంటుంటే, తెగుళ్ళు నివారణ తీసుకోవాల్సిన చర్యల గురించి రైతులకు అవగాహన కల్పించాల్సిన ఉద్యానవన శాఖ,

(మిగతా 6లో)

జయహో బిసి మహాసభ నేపథ్యంలో

నేడు నగరంలో ట్రాఫిక్ మళ్లింపు

ప్రజాశక్తి - విజయవాడ : జయహో బిసి మహాసభ నేపథ్యంలో బుధవారం విజయవాడ నగరంలో ట్రాఫిక్‌ను మళ్లిస్తున్నట్లు ఎన్‌టిఆర్ జిల్లా పోలీసు కమిషనర్ కాంతి రాణా టాటా ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 6 నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు ట్రాఫిక్ ఆంక్షలు అమల్లో ఉంటాయని పేర్కొన్నారు. బెంజి సర్కిలు నుండి బందరు రోడ్డుపై పోలీసు కంట్రోలు రూమ్ వరకూ, పోలీసు కంట్రోలు రూమ్ నుండి బెంజిసర్కిలు వరకు బిసి గర్జనకు వచ్చే వాహనాలు తప్ప ఏ విధమైన ఇతర వాహనాలకు అనుమతిలేదని తెలిపారు. అలాగే రూట్ నెం.5లో కూడా మహాసభకు వచ్చే వాహనాలనే అనుమతిస్తామని తెలిపారు. విజయవాడ ఏలూరు రోడ్డు సీతారామపురం సిగ్నల్ జంక్షన్ ఆర్‌టిఎ జంక్షన్ వరకూ మహాసభకు వచ్చే వాహనాలు తప్ప ఇతర వాహనాలను అనుమతించబోమన్నారు. విజయవాడ శిఖామణి సెంటర్ నుండి చుట్టుగుంట సెంటరు, వాటర్ ట్యాంక్ రోడ్డులోకి బందరు రోడ్డు వైపుకు ఏవిధమైన వాహనాలకు అనుమతిలేదు. పిఎస్ బస్టేషన్ నుండి మచిలీపట్నం, గుడివాడ వెళ్లే ఆర్‌టిసి బస్సులు పిసిఆర్ జంక్షన్, ఆర్‌టిసి జంక్షన్, చల్లపల్లి బంగ్లా, హనుమాన్ పేట, ఏలూరు లాకులు, సీతన్నపేట గేటు వద్ద బిఆర్‌టిఎస్ రోడ్డు మీదుగా పడవల రేవు, గుణదల రామవరప్పాడు రింగ్ వద్ద నుండి ఎనికేపాడు జంక్షన్ వద్ద నుండి తాడిగడప 100 అడుగులు రోడ్డు మీదుగా వెళ్లాల్సి ఉంటుంది. బెంజ్ సర్కిలు నుండి బందరు రోడ్డు మీదుగా పిసిఆర్ వైపు వెళ్లే సిటీ బస్సులు బెంజి సర్కిల్ నుండి పకీరుగుడెం జంక్షను స్క్రూ బ్రిడ్జి, వారధి జంక్షను మీదుగా పిఎన్ బస్టేషన్‌కు

(మిగతా 6లో)

టిడిపి పెనమలూరు అభ్యర్థి ఎవరు ?

బోడెపై కార్యకర్తల్లో అసంతృప్తి
సీటివ్వొద్దని అధిష్టానానికి ఫిర్యాదులు
తెరపైకి యార్లగడ్డ, చలసాని పండు కుమార్తె గీత పేర్లు

ప్రజాశక్తి - పెనమలూరు : వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో పెనమలూరు నియోజకవర్గం నుంచి అభ్యర్థి ఎవరనే చర్చ ప్రారంభమైంది. బోడె ప్రసాద్ మాజీ ఎంఎల్ఎగా ఉన్నా ఆయన పనితీరుపై కార్యకర్తలు తీవ్ర అసంతృప్తితో ఉన్నట్లు తెలిసింది. ఈ నేపథ్యంలోనే ఆయనకు ఈసారి టిడిపి టికెట్ ఇవ్వొద్దని ఆ పార్టీ అధిష్టానానికి ఫిర్యాదులు కూడా వెళ్లినట్లు సమాచారం. నిత్యం అవినీతి ఆరోపణలతో అందరి నోట్లో నానుతున్నారని, అందువల్ల ఆయన స్థానంలో మరొకరి టిడిపి తరపున టికెట్ ఇవ్వాలని కార్యకర్తలు కోరుతున్నట్లు తెలిసింది. అంతేగాక పెనమలూరు మండలానికి చెందిన పార్టీ ముఖ్య నాయకులు ఆయన వైఖరిపై గుర్రుగా ఉన్నట్లు సమాచారం. కమ్మ సామాజికవర్గం బలంగా ఉన్న పెనమలూరు నియోజకవర్గంలో ఆ సామాజికవర్గ అభ్యర్థి కోసమే అన్వేషణ జరుగుతున్నట్లు తెలిసింది. గత అసెంబ్లీ ఎన్నికల్లో గన్నవరం నియోజకవర్గం నుంచి వైసిపి తరపున పోటీ చేసి వల్లభనేని వంశీమోహన్ చేతిలో ఓటమిపాలైన యార్లగడ్డ వెంకట్రావ్ పేరును తెరపైకి తెచ్చినట్లు తెలిసింది. ఆయన పేరు పార్టీకి పంపిన ప్రతిపాదనలో ఉన్నట్లు తెలిసింది. ఆర్థిక, అంగబలం ఉన్న యార్లగడ్డ వంటి గట్టి నేత ఉంటేనే వైసిపిని ఢీకొట్టగలమన్న ఆలోచనలో ఉన్నట్లు సమాచారం. అలాగే టిడిపి నేత చలసాని పండు కుమార్తె గీత పేరు కూడా తెరపైకి వస్తోంది. పండు అల్లుడు దేవినేని గౌతమ్ తన భార్య గీతకు పెనమలూరు టికెట్ ఇవ్వాలని ఇప్పటికే నారా లోకేష్‌ను కలిసి అభ్యర్థించినట్లు తెలిసింది. టికెట్ కోస తన ప్రయత్నాలను ముమ్మరం చేసినట్లు తెలిసింది. పెనమలూరు నియోజకవర్గ ప్రజలకు చలసాని పండు కుటుంబం సుపరిచితమే. దీంతో ఈ నియోజకవర్గంలో టిడిపిలో త్రిముఖ పోటీ ఏర్పడింది. బోడె, యార్లగడ్డ, దేవినేని గౌతం భార్య గీత పేరుతో నియోజకవర్గంలో ఆ పార్టీ మూడు గ్రూపులుగా విడిపోయింది.

సమన్వయం లోపంతో కార్యకర్తల్లో అసంతృప్తి

బోడె ప్రసాద్ ఒంటెద్దు పోకడ, గ్రూపు రాజకీయాలను ప్రోత్సహించడం వంటి కారణాలతో సమన్వయం లోపిస్తోందని టిడిపి కార్యకర్తలు, నాయకుల అభిప్రాయంగా ఉంది. 2014 ఎన్నికల్లో అప్పటి వైసిపి అభ్యర్థి కుక్కల నాగేశ్వరరావు తనయుడిపై దాదాపు 30 వేల ఓట్ల మెజారిటీతో గెలుపొందిన తర్వాత తమను

(మిగతా 6లో)



సాయికిరణ్‌కు పురస్కారం

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: పట్టణానికి మేడిశెట్టి సాయికిరణ్ విద్యార్థి పురస్కారానికి ఎంపికయ్యాడు. విజయవాడ ఆంధ్రా లయోలా కళాశాలలో బిఎ మూడో సంవత్సరం చదువుతూ ప్రభుత్వం ప్రకటించిన విద్యార్థి పురస్కారం-2022కు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకున్నాడు. వివిధ దశల్లో ప్రథమ స్థానం పొందడంతో సాయికిరణ్ సర్టిఫికెట్‌తో పాటు రూ.లక్ష నగదు పురస్కారం ఇటీవల సిఎం చేతుల మీదుగా అందుకున్నాడు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సామినేని ఉదయభాను విద్యార్థి సాయికిరణ్, అతని తల్లి కళావతిలకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

హోంగార్డుల ఆవిర్భావ దినోత్సవం

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: పట్టణంలోని ఆర్అండ్‌బి గెస్ట్‌హౌస్‌లో హోంగార్డుల 60వ ఆవిర్భావ దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వవిప్, ఎమ్మెల్యే సామినేని ఉదయభాను కేక్ కట్ చేసి హోంగార్డులకు శుభాకాంక్షలు తెలిపారు. వంద మంది నిరుపేద వృద్ధులకు దుప్పట్లను పంపిణీ చేశారు. జగ్గయ్యపేట సిఐ అడపా నాగమురళి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, మున్సిపల్ వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర్, పట్టణ అధ్యక్షులు ఆకుల శ్రీకాంత్ (బాజీ), పట్టణ సబ్ ఇన్స్పెక్టర్ బీవీ రామరావు, చిల్లకల్లు సబ్ ఇన్స్పెక్టర్ చినబాబు తదితరులు పాల్గొన్నారు.

రూ.25 లక్షల మద్యం ధ్వంసం

ప్రజాశక్తి-వన్‌టౌన్: విజయవాడ నగరంలోని కొత్తపేట పోలీస్‌స్టేషన్ పరిధిలో వివిధ కేసుల్లో పట్టుబడిన అక్రమ మద్యం బాటిళ్ళను మంగళవారం కొత్తపేట సిఐ సుబ్రహ్మణ్యం, సిబ్బంది, ఎక్సైజ్ డిఎస్‌పి సమక్షంలో బుల్‌డోజర్‌తో రూ. 25 లక్షల విలువైన మద్యం బాటిళ్ళను ధ్వంసం చేశారు. కొత్తపేట పోలీస్‌స్టేషన్ పరిధిలో 2020-21 సంవత్సరంలో 127 కేసుల్లో మొత్తం 5459 లిక్కర్ బాటిళ్ళను మంగళవారం పోలీసులు, ఎక్సైజ్ సిబ్బంది మధ్యవర్తుల సమక్షంలో జక్కంపూడిలోని 60-40 ప్లాట్స్ ప్రాంతంలో బుల్‌డోజర్‌తో మద్యం బాటిళ్ళను ధ్వంసం చేశారు. ధ్వంసం చేసిన లిక్కర్ బాటిల్స్ విలువ రూ.25 లక్షలు ఉంటుందని తెలిపారు.

పేదరిక నిర్మూలనే ధ్యేయం : రక్షణనిధి

ప్రజాశక్తి-ఎ.కొండూరు: పార్టీల కతీతంగా అర్హత కలిగిన ఉన్న ప్రతి ఒక్క పేదవాడికి సంక్షేమ పథకాలు అందిస్తూ పేదరిక నిర్మూలనే ప్రధాన లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని తిరువూరు ఎమ్మెల్యే కొక్కిలిగడ్డ రక్షణనిధి తెలిపారు. మంగళవారం మండలంలోని రేపూడి తండాలో గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అర్హులై ఉండి సంక్షేమ పథకాలు అందకపోతే అధికారులతో మాట్లాడి సంక్షేమ పథకాలు అందే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కాలసాని నాగలక్ష్మి, చెన్నారావు, జడ్పీటీసీ భూక్యాగనియా, సర్పంచ్‌లు భూక్యా చంటి, లావూరి గీతామహాలక్ష్మి, ఎంపీటీసీ కోట పుల్లారావు, వైసీపీ మండల సీనియర్ నాయకులు వజ్రాల బ్రహ్మానంద రెడ్డి, మాజీ సర్పంచ్ దాసరి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

నిత్యాన్నదానాన్ని అడ్డుకోవడం తగదు : అల్తాఫ్

ప్రజాశక్తి-వన్‌టౌన్: మైనార్టీ ముస్లిం ఆస్తులు కాపాడాల్సిన వక్ఫ్ బోర్డు చైర్మన్ ఖాదర్ బాషా సిఎం ఆశయాలకు తూట్లు పొడుస్తున్నారని అహ్లే సున్నత్ జమాత్ కో- కన్వీనర్ ఆల్తాఫ్ రజ బాబా విమర్శించారు. మంగళవారం తాజ్ హోటల్లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వ సర్వే ద్వారా బోర్డు స్థలాలను గుర్తించి వాటిని స్వాధీనం చేసుకోవడంలో చైర్మన్ వెనకంజ ఎందుకు వేస్తున్నారని ప్రశ్నించారు. వేలాది ఎకరాలు వక్ఫ్ బోర్డు భూములను ఆక్రమించుకున్న వారిని వదిలేసి నిత్యాన్నదానం చేస్తున్న వారిపై కక్ష పూరిత చర్యలకు దిగడం వక్ఫ్ బోర్డ్ చైర్మన్‌కు సమంజసం కాదన్నారు. కొండపల్లిలోని షాబుఖారీ మసీదు వద్ద నిత్యాన్నదానం షెడ్లను తొలిగించి రియల్ ఎస్టేట్ వ్యాపారం చేయాలని చూస్తున్నారన్నారు. ఎపిలో వక్ఫ్ బోర్డు ఆస్తులు 65 వేల ఎకరాలు ఉన్నాయని అందులో 35 వేల ఎకరాలు ఆక్రమణల్లో ఉన్నాయని బహిరంగంగా ప్రకటించిన చైర్మన్ వాటిని కాపాడాలన్నారు. ఖాదర్ బాష వక్ఫ్ బోర్డు చైర్మన్ పదవి చేపట్టిన తర్వాత వక్ఫ్ బోర్డ్ ఆస్తుల రికార్డులు తారుమారు అవుతున్నాయని ఆరోపించారు. ఈ సమావేశంలో షేక్ ఫరీద్, ఎం.డి.గయాజుద్దీన్, మోహసీన్ షేథ్, తాజ్ మహల్ ఖనీజ్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి రన్నింగ్ పోటీలకు మౌనిక

ప్రజాశక్తి-భవానీపురం: రాష్ట్రస్థాయి రన్నింగ్ పోటీలకు జిఎన్ఆర్ హైస్కూల్ విద్యార్థిని బి.మౌనిక ఎంపికవ్వడం అభినందనీయమని 44వ డివిజన్ కార్పొరేటర్ మైలవరపు రత్నకుమారి అన్నారు. మంగళవారం జిఎన్ఆర్ హైస్కూల్‌లో జరిగిన కార్యక్రమంలో మౌనికను కార్పొరేటర్ అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నగరపాలక సంస్థ పాఠశాలల్లో చదివే విద్యార్థిని విద్యార్థులు పలు క్రీడాంశాలలో బహుమతులు గెలుచుకోవడం అభినందనీయమన్నారు. వైసిపి రాష్ట్ర సహాయ కార్యదర్శి మైలవరపు దుర్గారావు మాట్లాడుతూ కార్పొరేషన్ పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణిస్తున్నారని అభినందించారు. ఈ కార్యక్రమంలో హైస్కూల్ ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు బి.వి.రమణ, వ్యాయామ ఉపాధ్యాయుడు జి.సురేష్‌బాబు, సోషల్ మాస్టర్ పి.శ్రీనివాసరావు తదితరులు అభినందించారు.

44వ డివిజన్లో 'ఇదేం ఖర్మ'

ప్రజాశక్తి-భవానీపురం: వైసీపీ ప్రభుత్వ వైఫల్యాలను వివరిస్తూ రూపొందించిన 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమం 44వ డివిజన్‌లో టిడిపి డివిజన్ అధ్యక్షులు బొడ్డుపల్లి శ్రీనివాస్ అధ్వర్యంలో, క్లస్టర్ ఇంచార్జి బుడుగు గణేష్ నేతత్వంలో మంగళవారం నిర్వహించారు. జిల్లా కార్యాలయ కార్యదర్శి సారిపల్లి రాధాకృష్ణ, రాష్ట్ర కార్యదర్శి పెందుర్తి శ్రీనివాస్, నియోజకవర్గ మైనారిటీ నాయకులు ఎమ్.యస్.బేగ్ తదితరులు పాల్గొన్నారు. ఆధిక విద్యుత్, నిత్యావసర ధరలతో సతమతమవుతున్నామని, ఇంటి నిర్మాణ వ్యయం పెరగడంతో ఉపాధి సన్నగిల్లి నిర్మాణరంగ జీవనం భారమైందని పలువురు తెలిపారు.

ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి-కంచికచర్ల: కంచికచర్ల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక శ్రీ అక్షర హైస్కూల్, కళాశాలలో మంగళవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. పుట్టగుంట సతీష్ హెల్త్ ఫౌండేషన్, మరియు ఆంధ్రా హాస్పటల్ ఆరోగ్య జ్యోతి కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ జెండర్ డాక్టర్ పుల్లగూర ప్రభాకరరావు ప్రారంభించారు. డాక్టర్ అచ్యుత్ బాబు, డాక్టర్ రమేష్ తదితర వైద్య సిబ్బంది, అక్షర విద్యాసంస్థల సిబ్బందికి బిపి, షుగర్, బ్లడ్ షుగర్ పరీక్షలు నిర్వహించారు. అలాగే గుండెకు సంబంధించి పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల కరస్పాండెంట్ కాసరగడ్డ రామారావు, క్లబ్ అధ్యక్షులు మంగినేని ఏడుకొండలు, సభ్యులు కాలవ సీతారామాంజనేయులు, దేవిరెడ్డి చంద్రశేఖర్, పి కోటేశ్వరరావు,సూదుల సోమశేఖర్, ఉస్తేల నరశింహారావు తదితరులు పాల్గొన్నారు.

వైసిపి పాలనలో బిసిల అభివృద్ధి శూన్యం

ప్రజాశక్తి-భవానీపురం: బీసీల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని టిడిపి పశ్చిమ నియోజకవర్గ బీసీ నాయకులు తహసీల్దార్‌కు మంగళవారం వినతిపత్రం సమర్పించారు. బీసీలు హక్కుగా పొందాల్సిన సబ్ ప్లాన్ నిధుల నుండి, స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ల వరకు ప్రతి అంశంలో బీసీలు నిరాదరణకు, దగాకు గురవుతున్నారని పేర్కొన్నారు. ఆదరణ పథకాన్ని పునరుద్ధరించాలని, జనాభా దామాషా ప్రకారం 56 బీసీ కార్పొరేషన్లకు నిధులు కేటాయించి ఖర్చు చేయాలని, షరతులు లేకుండా విదేశీ విద్య పథకాన్ని కొనసాగించాలని, బీసీ నేతలపై పెట్టిన అక్రమ కేసులను ఉపసంహరించుకుకోవాలని వినతిపత్రంలో కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర నగరాలు సాధికార సమితి కన్వీనర్ మరుపిళ్ల తిరుమలేష్, రాష్ట్ర కార్యదర్శి పెందుర్తి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-తిరువూరు:** వైసిపి పాలనలో బిసిలకు జరుగుతున్న అన్యాయంపై టిడిపి నాయకులు మంగళవారం స్థానిక ఆర్డీఓ కార్యాలయం ముందు నిరసన తెలిపి అధికారులకు వినతిపత్రం అందజేశారు. సబ్ ప్లాన్ నిధులు వెంటనే విడుదల చెయ్యాలని, స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు కల్పించాలని, ఏర్పాటు చేసిన 56 కార్పొరేషన్లకు నిధులు కేటాయించాలని, దారి మళ్లించిన కార్పొ రేషన్ నిధులను వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నియోజకవర్గ ఇంచార్జి శావల దేవదత్తు, మాజీ ఎమ్మెల్యే నల్లగట్ల స్వామిదాసు, బిసి సెల్ నాయకులు కందిమళ్ల శేషగిరిరావు, పర్వతం శ్రీను, పంది శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

తిరువూరులో తహశీల్దార్‌కు వినతిపత్రం అందిస్తున్న నాయకులు

బిసి సంక్షేమ సంఘం అధ్యక్షునిగా వరప్రకాష్

ప్రజాశక్తి-వన్‌టౌన్: జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులుగా పోతిన వరప్రకాష్ నియమితులయ్యారు. మంగళవారం కొత్తపేటలో జరిగిన కార్యక్రమంలో జాతీయ బీసి సంక్షేమ సంఘం రాష్ట్ర కన్వీనర్ బోను దుర్గా నరేష్ చేతులమీదుగా నియామక ఉత్తర్వులను ఆయన అందుకున్నారు. ఈ సందర్భంగా దుర్గగుడి మాజీ చైర్మన్ పైలా సోమినాయుడు మాట్లాడుతూ సీఎం జగనన్న ప్రభుత్వంలో బీసీలకు ఎన్నో కీలక పదవులు ఇచ్చారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు యలకల చలపతిరావు, మహదేవు అప్పాజీరావు, మరుపిళ్ల రాజేష్, జాతీయ బీసీ సంక్షేమ సంఘం నగర యువజన అధ్యక్షుడు పెంటా కిరణ్, జాతీయ బిసి సంక్షేమ సంఘం నగర మహిళా అధ్యక్షురాలు మెండి జ్యోతి, ఆరెకటిక కార్పొరేషన్ డైరెక్టర్ మంజు భార్గవి తదితరులు పాల్గొన్నారు.

పాడి రైతులకు బోనస్ పంపిణీ

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: చిల్లకల్లు చిల్లింగ్ సెంటర్ పరిధిలోని సొసైటీలకు, అసోసియేషన్లకు రెండో విడత బోనస్ రూ.1.17 కోట్లను కృష్ణా మిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ పాడి రైతుల కోసం యూనియన్ నిరంతరం పనిచేస్తుందన్నారుఈ కార్యక్రమంలో జిల్లా బోర్డు డైరెక్టర్స్ నెలకుదిటి నాగేశ్వరావు, దుగ్గిరాల మహేష్ బాబు, ట్రస్ట్ సభ్యులు కోక వెంకటేశ్వరరావు, ఇంజం రామారావు, చిల్లకల్లు మేనేజర్ కిలారి కిరణ్‌కుమార్ పాల్గొన్నారు.

నేడు కలశ జ్యోతి ఊరేగింపు

ప్రజాశక్తి-వన్‌టౌన్: దుర్గమ్మ దేవస్థానానికి భవానీ యాత్రికుల కలశ జ్యోతుల ఊరేగింపు బుధవారం సాయంత్రం ఆరు గంటలకు నిర్వహిస్తున్నట్లు ఇఒ దర్భముళ్ల భ్రమరాంబ తెలిపారు. ఈ సందర్భంగా కనకదుర్గా నగర్‌లో క్యూ లైన్ల పనులను మంగళవారం యుద్ధప్రాతిపదికన చేపట్టారు. సత్యనారాయణపురంలోని శ్రీ శివరామకృష్ణ క్షేత్రం నుంచి ప్రారంభమై పోలీస్ కంట్రోల్ రూమ్ మీదుగా మల్లిఖార్జున మహామండపం పక్కన గల పాత మెట్ల మార్గం మీదుగా కొండపైకి చేరుకుంటారని ఇఓ తెలిపారు.

రోడ్డు పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: పట్టణంలోని గౌతమి స్కూల్ పరిసర ప్రాంతాల్లో రోడ్డు నిర్మాణ పనులకు మంగళవారం మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుమారు 110 మీటర్ల సిసి రోడ్డును రూ.6.50 లక్షలతో నిర్మిస్తున్నట్లు తెలిపారు. త్వరలోనే జగ్గయ్యపేటను స్వచ్ఛ జగ్గయ్యపేటగా మారుస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర్, వార్డు నాయకులు వాసా సాంబశివరావు, కొట్టి బసవపున్నయ్య, కొండమూడి సన్నీ కుమార్, చందర్లపాటి ఆంజనేయులు, షేక్ నబి సాహెబ్ పాల్గొన్నారు.

అంబేద్కర్‌కు ఘన నివాళి

ప్రజాశక్తి-యంత్రాంగం

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.అర్.అంబేద్కర్ 66వ వర్థంతి కార్యక్రమాలు కృష్ణాజిల్లావ్యాప్తంగా మంగళవారం జరిగాయి. అధికారులు, ప్రజాప్రతినిధులు ఆయన చిత్ర పటాలు, విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. చల్లపల్లి : స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఎదుట ఉన్న అంబేద్కర్ విగ్రహానికి వైసీపీ జిల్లా కోఆప్షన్ సభ్యులు వేమూరి పరిశుద్ధ బాబు, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు కొక్కిలిగడ్డ నవీన్, చల్లపల్లి జెడ్పీటీసీ సభ్యులు రాజులపాటి కళ్యాణి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. నిమ్మగడ్డలో అంబేద్కర్ విగ్రహానికి జిల్లా బీసీ నాయకులు రాజులపాటి శివప్రసాద్, గ్రామ సర్పంచ్ మాతంగి రమ్య, మద్దాల వీరస్వామి నివాళులర్పించారు. మొవ్వ సర్పంచి తూము పూర్ణచంద్రరావు, చోడాబత్తిన ఆదినారాయణ, గుర్రం పోతురాజు, ముళ్ళపూడి జగన్, గోవాడ మోహనరావు, పాస్టర్ ప్రసాద్ పాల్గొన్నారు. **గుడ్లవల్లేరు :** మండలంలోని పలు గ్రామాల్లో అంబేద్కర్ విగ్రహాలకు కౌలు రైతు సంఘం, అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో నివాళులర్పించారు. కవుతరం దళితవాడలోని విగ్రహానికి

గుడివాడలో

గుడ్లవల్లేరులో

మచిలీపట్నంలో


పెదపారుపూడిలో

గుడ్లవల్లేరు ఎస్ఐ వి.ఏసేబు, ఏఎస్ఐ సారధిబాబు నివాళులర్పించారు. అంగలూరులో మండల కౌలురైతు సంఘం అధ్యక్షులు దావులూరి అజయకర్, కవుతరం కాశీగూడెం లో అంబేత్కర్ యూత్ నాయకులు బండి క్రాంతి నివాళులర్పించారు. రాజ్యాంగ పరిరక్షణ వేదిక నాయకులు బి.వి.శ్రీనివాసరావు మాట్లాడారు. అంగలూరు యూత్ నాయకులు వెలగపల్లి వేణు, బండి విన్ను, మేస్త్రీ అర్జా రాజు, కాకుల వెంకటేశ్వరరావు, ముత్యాల డేవిడ్, మదిరి ఇజ్రాయెల్, దాసరి ప్రదీప్, కాకుల శ్రీను, ఆలమినోస్, హేక్సీ, సుధాక్సర్, జై హార్దిక్, జశ్వంత్, కాశీగూడెం యూత్ నాయకులు డి.సందీప్,బండి నరేష్,ఎం.జాంపండు, మోకా అభిషేక్ పాల్గొన్నారు. **ఉంగుటూరులో** పరిషత్ కార్యాలయంలో ఎంపిపి సరోజిని, ఎంపీడీవో జి ఎస్ వి శేషగిరిరావు, సచివాలయ సిబ్బంది, కార్యదర్శులు నివాళులర్పించారు. **గన్నవరం :** తాలూకా సెంటర్‌లో ఎంఐఎఫ్ రాష్ట్ర నాయకులు దేవరపల్లి విక్టర్ బాబు నివాళులర్పించారు. గండికోట సీతారామయ్య, పడమట రంగారావు, ఏసుబాబు, పెంట్రా శ్రీనివాసరావు, గంప కృష్ణ, రాబర్ట్ జాన్సన్, మహాజన సోషలిస్టు పార్టీ నాయకులు పి.దేవదాసు, తాడిగడప రవి బాబు పాల్గొన్నారు. **పెదపారుపూడి :** పెదపారుపూడి చెరువుగట్టు సెంటర్ అంబేద్కర్ విగ్రహానికి గోగం సురేష్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. గోళ్ళ సోమేశ్వరరావు, పామర్రు మార్కెట్ యార్డ్ డైరెక్టర్ చీకటి వరప్రసాద్, పిఎసిఎస్ అధ్యక్షుడు తుమ్మల కోటేశ్వరరావు, వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. తహశీల్దార్ వి.నాగభూషణం, వెంట్రప్రగడలో ఎంపీడీవో టి సీతామహాలక్ష్మి, నాగాపురంలో టిడిపి పామర్రు నియోజకవర్గ ఇన్‌ఛార్జి వర్ల కుమార్ రాజా నివాళులర్పించారు. మండల టిడిపి అధ్యక్షుడు చలసాని రమేష్ చౌదరి (చంటి), మండల కార్యదర్శి ఎం.రాంబాబు, స్వామి, సజ్జ శివకుమార్ పాల్గొన్నారు. **మచిలీపట్నం రూరల్ :** అంబేద్కర్ విగ్రహానికి మచిలీపట్నం జనసేన పార్టీ ఇన్‌ఛార్జి బండి రామకృష్ణ, జిల్లా అధ్యక్షులు బండ్రెడ్డి రామకృష్ణ నివాళులర్పించారు. వంపు గడవల చౌదరి, గడ్డం రాజు, మహమ్మద్ సమీర్, గళ్ళ తిమోతి, బొమ్మసాని నరేష్, వడ్డీ చిరంజీవి,కర్రి మహేష్, ఉడుముల బుజ్జి ,భవాని,గుణ్ణం వాసు, బడేటిరమణ, ఈమని బాబు, సాయన శివ, కష్ణ, పీతల నాగేశ్వరావు, అడుసుమిల్లి శ్రీనివాస్, విన్నకోట శ్రీకాంత్, భీరంసుదర్శన్, వీరబాబు, చక్రి, మణికంఠ,నరసింహ పాల్గొన్నారు. **గుడివాడ :** సిఐటియు కార్యాలయంలో దండమూడి సీతారామయ్య అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ ఉపాధ్యక్షులు ఆర్ సి పి రెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మురాల రాజేష్, 5వ జిల్లా కార్యదర్శి వి జ్యోతి, రైతు సంఘం నాయకులు నీలం మురళీకృష్ణారెడ్డి, సిఐటియు పట్టణ ఉపాధ్యక్షులు రేపానికొండ, పట్టణ కార్యదర్శి రజిని, లంక సురేంద్ర , వెంకటేశ్వరరావు, బి శివకుమారి , సిహెచ్ రాంబాబు తదితరులు పాల్గొన్నారు. **అవనిగడ్డ :** వైసీపీ కార్యాలయం వద్ద అంబేద్కర్ చిత్రపటానికి పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధి సింహాద్రి వెంకటేశ్వరరావు పూలదండలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అవనిగడ్డ, నాగాయలంక జడ్పిటిసిలు చింతలపూడి లక్ష్మీనారాయణ, మోకా బుచ్చిబాబు, స్టేట్ అవుట్సోర్సింగ్ డైరెక్టర్ మద్ది వెంకటనారాయణ, పులిగడ్డ సర్పంచ్ దాసరి విజయ్ కుమార్, మండల కో ఆప్షన్ సభ్యులు షేక్ నజీర్ భాష, గ్రామ ఉపసర్పంచ్ గాజుల జై గోపాల్, మాజీ సర్పంచులు నలకుర్తి పృథ్వీరాజు, సైకం బాబురావు, మాజీ ఎంపీపీ దిడ్ల ప్రసాద్, ఎస్సీ సెల్ నాయకులు మట్టా దయానంద్, కృపారావు, లంకమ్మ గుడి చైర్మన్ చింతలపూడి బాలు తదితరులు పాల్గొన్నారు. తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో సీతా లంకలోని అంబేద్కర్ విగ్రహం వద్ద మాజీ ఉపసభాపతి మండలి బుద్ధ ప్రసాద్ నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మండలి వెంకట్రామ్, జిల్లా అధికార ప్రతినిధి కొల్లూరు వెంకటేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు యా సం చిట్టిబాబు, కార్యదర్శి కర్ర సుధాకర్, రాష్ట్ర మైనార్టీ నాయకులు షేక్ బాబావాలి, గాంధీ క్షేత్రం కమిటీ కార్యదర్శి మత్తి శ్రీనివాసరావు, మోర్ల శివకుమార్, బండే రాఘవ తదితరులు పాల్గొన్నారు. జనసేన పార్టీ ఆధ్వర్యంలో మండల పార్టీ అధ్యక్షులు గుడివాడ శేషుబాబు నివాళులర్పించారు. తోట ఆంజనేయులు, పప్పుశెట్టి శ్రీను, ఎంపీటీసీ సభ్యులు బొప్పన భాను, గుగ్గిలం అనిల్, కోసూరి అవినాష్ తదితరులు పాల్గొన్నారు. పాత ఎడ్ల లంక పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ పాలెపు సామ్రాజ్యం, మాల మహానాడు జిల్లా అధ్యక్షులు దోవా గోవర్ధన్ పూలదండలు వేసి నివాళులర్పించారు. దోవ ఏసు, పాలెపు వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. అవనిగడ్డ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం అభ్యాసకులు సహాయ కేంద్రం ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి ఉమారాణి అంబేద్కర్ చిత్రపటానికి పూలదండలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ ఆర్.అంకారావు, కళాశాల అభ్యాసకుల సహాయ కేంద్రం జూనియర్ అసిస్టెంట్ ఈ.లక్ష్మీనారాయణ, ఆఫీస్ అసిస్టెంట్ బచ్చు ఆదినారాయణ కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు. **హనుమాన్ జంక్షన్ :** నూజివీడు రోడ్ లోని సిఐటియు కార్యాలయంలో అభ్యుదయ వాది స్వరాజ్యం పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సిపిఎం మండల కార్యదర్శి బేతా శ్రీనివాసరావు మాట్లాడారు. కెవిపిఎస్ జిల్లా నాయకులు కొత్తూరు కిషోర్, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు కోరం రవి, రాజనాల సురేష్, చింత సూరిబాబు, సిపిఎం కార్యదర్శి తాళం మధు , మేదర మురళి, వ్యకాస మండల కార్యదర్శి అబ్దుల్ బారీ తదితరులు పాల్గొన్నారు. డాక్టర్ దుట్టా ఆధ్వర్యంలో నివాళులర్పించారు. బంటుమిల్లి : వైసిపి నాయకులు వైస్ ఎంపీపీ వడిమి చిన్నారి బాబు, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్, డిగ్రీ కాలేజ్ చైర్మన్ పి పి ఆర్ ఓ ఆనంద్, ఎంపిటిసి కమల భాష, కిషోర్ బంటుమిల్లి మాజీ ప్రెసిడెంట్ శ్యామ్‌సన్, జయపురం రాజు తదితరులు పాల్గొన్నారు **మోపిదేవి :** మోపిదేవి లోను, మండల పరిధిలోని పెదప్రోలు, కోసూరు వారి పాలెం, తదితర గ్రామాల్లో వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. టిడిపి ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు ఎన్.జనార్ధనరావు ఆధ్వర్యంలో నివాళులర్పించారు. మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు మాతంగి జనార్దన్, టిడిపి రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి రావి రత్నగిరి రావు, పుట్టి శ్రీనివాసరావు, సిరివెళ్ల సిద్దార్థ, పుల్లారావు, బల్లా సీతారాం ప్రసాద్, అత్తులూరి రమేష్ తదితరులు పాల్గొన్నారు. మోపిదేవి హరిజనవాడలో గ్రామ సర్పంచ్ నందిగం మేరీ రాణి నివాళులర్పించారు. నందిగం అబిషేక రావు, గోవాడ జనార్దన్ రావు, కొప్పుల వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు. మోపిదేవి గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ నందిగం మేరీ రాణి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో దాసి సీతారామరాజు, పొట్టి శ్రీనివాసరావు, గ్రామ సర్పంచ్ పోలి మెట్ల ఏసుబాబు, గ్రామస్తులు పాల్గొన్నారు. మండల పరిధిలోని కోసూరు వారి పాలెం గ్రామంలో కోసూరు రామాంజనేయులు ఆధ్వర్యంలో నివాళులర్పించారు. **మచిలీపట్నం రూరల్ :** ఏపీఎస్ ఆర్టీసీ మచిలీపట్నం డిపోలో డిపో ఎస్సీ ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు మంగళవారం ఘనంగా నిర్వహించారు. జిల్లా ప్రజా రవాణా అధికారి జి.నాగేశ్వరరావు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. డిపో మేనేజర్ టి.పెద్దిరాజులు, డిపో అసిస్టెంట్ మేనేజర్ జేమ్స్ నివాళులర్పించారు. ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు వివి రావు, ఎన్ కె రావు, డి కష్ణ, కె.వి.రావు , రవీంద్ర,నరేష్ ,మల్లి బాబులతోపాటు అన్ని యూనియన్ నాయకులు , డిపో కార్మికులు,గ్యారేజ్ కార్మికులు నివాళులర్పించారు. **గుడివాడ :** లౌకిక రాజ్యాంగ పరిరక్షణ వేదిక ఆధ్వర్యంలో స్థానిక సిపిఎం కార్యాలయంలో అంబేద్కర్‌కు నివాళులర్పించారు. సిపిఎం నాయకులు ఆర్‌సిపిరెడ్డి, నీలం మురళీకృష్ణారెడ్డి, వి.జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

కృష్ణా వర్సిటీలో నివాళి

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్

కృష్ణా యూనివర్శిటీలో అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా యూనివర్శిటీ వైస్ ఛాన్సెలర్ కే. బి. చంద్ర శేఖర్ నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వైస్ ఛాన్సెలర్ మాట్లాడుతూ సమసమాజ స్థాపనకు అంబేద్కర్ రచించిన రాజ్యాంగం కారణమన్నారు. సమాజంలోని అట్టడుగు వర్గాల సంక్షేమంతో పాటు మహిళా అభివద్ధి కొరకు అయన చేసిన చట్టాలే కారణమని అభివర్ణించారు. ఈ కార్యక్రమం లో యూనివర్సిటీ రెక్టార్ డి. సూర్య చంద్ర రావు, యూనివర్శిటీ, ఇతర అధ్యాపక, అధ్యాపాకేతర సిబ్బంది పాల్గొన్నారు.

కృష్ణాయూనివర్శిటీలో

మృతుల కుటుంబాలకు హారిక ఓదార్పు

ప్రజాశక్తి-బంటుమిల్లి

సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో కృత్తివెన్ను మండలం నీలిపూడి గ్రామానికి చెందిన అయ్యప్పస్వాములు నలుగురు మృతిచెందిన విషయం తెలిసిందే. నలుగురు మృతుల కుటుంబాలను కృష్ణాజిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ ఉప్పల హారిక రాము సందర్శించారు. మృతుల చిత్ర పటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. బాధిత కుటుంబాలకు అన్ని విధాలా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

బాధితులను ఓదార్చుతున్న హారిక

కంట్రోల్ రూమ్‌ను సంప్రదించండి

కలెక్టరేట్ : జిల్లాలోని రైతులు రైతు భరోసా కేంద్రాల్లో తమ ధాన్యాన్ని అమ్ముకోవటానికి ఎలాంటి సమస్యలున్నా తెలపాలని సివిల్ సప్లైస్ జిల్లా మేనేజర్ డాక్టర్ ఏ.శ్రీదర్ ప్రకటనలో కోరారు. జాయింట్ కలెక్టర్ కంట్రోల్ రూమ్ ఈ ఫోన్ నెంబర్ కు 9652014457 తెలియజేసి పరిష్కారం పొందాలన్నారు.

8 మంది కోడి పందాల రాయుళ్లు అరెస్ట్

ప్రజాశక్తి-మోపిదేవి

పోలీస్ స్టేషన్ ఎస్ఐ సిహెచ్ పద్మ మంగళవారం మండల పరిధిలోని కే కొత్తపాలెం పడవల రేవు వద్ద నిర్వహిస్తున్న కోడిపందాలపై అందిన సమాచారం మేరకు ఆకస్మికంగా దాడి నిర్వహించారు. ఈ దాడిలో ఎనిమిది మంది వ్యక్తులను అరెస్టు చేసి, ఏడు బైకులు, మూడు సెల్ ఫోన్లు, 11 కోడి కత్తులు, రూ.1270 నగదు స్వాధీనం చేసుకున్నట్లు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ పద్మ తెలిపారు. జిల్లా ఎస్పీ జాషువా ఆదేశాల మేరకు, చల్లపల్లి సిఐ బి బి రవికుమార్, అవనిగడ్డ డి.ఎస్.పి మహబూబ్ బాషా ల పర్యవేక్షణలో సిబ్బందితో దాడి చేసినట్లు ఆమె తెలిపారు.

వరికోతలు వాయిదా వేసుకోవాలి

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్

ఆగ్నేయ బంగాళాఖాతాన్ని ఆనుకుని పశ్చిమ-వాయువ్యంగా ఏర్పడిన అల్పపీడనం కారణంగా రానున్న రెండు రోజుల్లో మోస్తరు నుండి భారీ వర్షాలు పడే అవకాశం ఉన్నందున వరి కోత కోసే రైతులు ఈ నెల పదో తారీకు వరకు వాయిదా వేయాలని రుద్రవరం వ్యవసాయ సహాయకుడు ఎ.బాలాజీ కోరారు. రైతులకు మైక్ ద్వారా తెలిపారు. గ్రామ వాలంటీర్లతో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ వనజాక్షి, రుద్రవరం గ్రామ రెవన్యూ అధికారి కె.హరికృష్ణ, గ్రామ వ్యవసాయ సహాయకుడు ఎ.బాలాజీ, పంచాయితీ సచివాలయం కార్యదర్శి మొహమ్మద్, గ్రామ వాలంటీర్లు పాల్గొన్నారు.

ప్రచారంచేయిస్తున్న అధికారులు

యాచకులకు అన్నదానం

ప్రజాశక్తి-హనుమాన్ జంక్షన్ డిసెంబర్

మంగళవారం హనుమాన్ జంక్షన్‌లో సమాచార హక్కు చట్టం ప్రచార సమితి అమరావతి బాపులపాడు మండల కమిటీ సహకారంతో నాలుగోవారం యాచకులకు అన్న ప్రసాదం వితరణ చేశారు. మండల కన్వీనర్ కాలి కిరణ్ మాట్లాడారు. ప్రచార సమితి వ్యవస్థాపక అధ్యక్షులు కోట సురేష్ , జిల్లా అధ్యక్షులు తిరుమలశెట్టి రవి, కార్యవర్గ సభ్యులు శ్రీకాంత్, కాంపాటీ ప్రసాద్, అప్పారావుపేట మాజీ సర్పంచ్ నన్నపనేని చలపతి, దంటకుంట్ల మాజీ సర్పంచ్ శ్రీనివాసరావు, ఆకుల రాముూాల్గొన్నారు.

కరాటే పోటీల్లో 'హర్ష' విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-తిరువూరు: అంతర్జాతీయ కరాటే పోటీల్లో తిరువూరు హర్ష కరాటే ఇనిస్టిట్యూట్ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. ఈ

నెల 4వ తేదీన గుంటూరు లోని ఎన్టీఆర్ స్టేడియంలో షోటో రై కరాటే వారు నిర్వహించిన ఇంటర్నేషనల్ అంతర్జాతీయ కరాటే పోటీల్లో హర్షా కరాటే ఇనిస్టిట్యూట్ విద్యార్థులు పాల్గొని ప్రథమ, ద్వితీయ, తతీయ స్థానాలు కైవసం చేసుకున్నారు. ఈసందర్భంగా ఇనిస్టిట్యూట్‌లో మంగళవారం విజేతలను సీనియర్ కోచ్ నాగేశ్వర రావు, రెహమాన్ తదితరులు అభినందించారు.

శిక్షణా తరగతులు ప్రారంభం

ప్రజాశక్తి-నందిగామ: నందిగామలో ఉన్న సై స్టడీ సర్కిల్‌లో ఎస్ఐ, కానిస్టేబుల్ పరీక్షలకు శిక్షణా తరగతులను నందిగామ ఎసిపి జి.నాగేశ్వరరెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి మంగళవారం ప్రారంభించారు.

అదేవిధంగా ప్రభుత్వ పోటీ పరీక్షలపై అవగాహన కల్పించారు. విజయానికి షార్ట్ కట్స్ ఉండవు అని కష్టం మాత్రమే విజయాన్ని అందిస్తుంది అని పోటీ పరీక్షలకు ప్రిపేర్ అవుతున్న అభ్యర్థులను ఉద్దేశించి ప్రంగించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఒక్కసారి ఫీజు కడితే అన్ని రకాల ప్రభుత్వ ఉద్యోగాలకు కోచింగ్, స్టాండర్డ్ బుక్స్ ఇవ్వనున్నట్లు సై స్టడీ సర్కిల్ డైరెక్టర్ టిజి కిషోర్ తెలిపారు.

ఐఎఎస్ ఇంటర్వ్యూకు సంపత్ ఎంపిక

ప్రజాశక్తి-నందిగామ: నందిగామ నగర పంచాయతీ కో ఆప్షన్ సభ్యులు ఎంవై దాసు కుమారుడు ఎం.సుజీత్ సందీఫ్ ఐఎఎస్ ఇంటర్వ్యూకు ఎంపికైనారు. సుజీత్ ఐఎఎస్ ఇంటర్వ్యూకు ఎంపికవటం పట్ల నందిగామ పట్టణంలో పలువురు ప్రముఖులు హర్షం వ్యక్తం చేశారు.

28 మంది రైతులకు రుణాలు

ప్రజాశక్తి-రెడ్డిగూడెం: మండల పరిధిలోని కూనపరాజుపర్వ పిఎసిఎస్ ద్వారా 28 మంది రైతులకు దీర్ఘకాలిక రుణాల కింద

రూ.1.38 కోట్లు రుణాలను మంగళవారం పిఎసిఎస్ అధ్యక్షులు పాలంకి మోహన మురళిరెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతాంగానికి మేలుజరగాలనే ఉద్దేశంతో ఈ రుణాలు అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ లక్ష్మీప్రసాద్, అసిస్టెంట్ మేనేజర్ ఆంజనేయ ప్రసాద్, సూపర్ వైజర్ గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ విధానాలతో ప్రజలకు ఇబ్బందులు : టిడిపి

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: మండలంలోని గౌరవరం గ్రామంలో ఇదేం ఖర్మ రాష్ట్రానికి కార్యాక్రమాన్ని టిడిపి నాయకులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ పాల్గొని మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వ విధానాలతో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. జగన్‌ని దించి తిరిగి చంద్రబాబును ముఖ్యమంత్రిని చేసుకుంటేనే అన్ని సమస్యలకు పరిష్కారమన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రీవెన్స్ సెల్ కో కన్వీనర్ ముల్లంగి రామకృష్ణారెడ్డి, టిడిపి మండల అధ్యక్షులు కట్టా వెంకట నరసింహారావు, గ్రామ సర్పంచ్ ముత్తవరపు వెంకటేష్ పావని, వైస్ ప్రెసిడెంట్ పఠాన్ లాల్బి, విజయ డైరీ డైరెక్టర్ దుగ్గిరాల మహేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్‌కు ఘన నివాళి

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమాలు ఎన్‌టిఆర్ జిల్లా వ్యాప్తంగా మంగళవారం నిర్వహించారు. జగ్గయ్యపేట పట్టణంలోని ఆనందసాయి ఆలయం దగ్గర, రైతుబజార్ దగ్గర ఉన్న అంబేద్కర్ విగ్రహాలకు రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే సామినేని ఉదయభాను పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, మున్సిపల్ వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర్, పట్టణ అధ్యక్షులు ఆకుల శ్రీకాంత్ (బాజీ), న్యాయవాది నాగభూషణం, కౌన్సిలర్లు తన్నీరు నాగేంద్ర, సాదుపాటి రాజు, కాశీ కిషోర్, పూసల పుల్లారావు, కాటగాని నరసింహారావు, కోఆప్షన్ సభ్యులు ఖాదర్‌బాబు తదితరులు పాల్గొన్నారు. అంబేద్కర్ విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే శ్రీ శ్రీరాం రాజగోపాల్ పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీరామ్ సుబ్బారావు, కన్నెబోయిన రామలక్ష్మి, సంక వెంకట్రావు, నకిరేకంటి వెంకట్, మెడక కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. బిబిఎస్‌పి నాయకులు కోధమాల ప్రభుదాస్, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి బొల్లా రామకృష్ణ, సిపిఐ పట్టణ కార్యదర్శి జోనేబోయిన శ్రీనివాసరావు అంబేద్కర్‌కు నివాళులర్పించారు. **ప్రజాశక్తి-కంచికచర్ల:** చెవిటికల్లు రోడ్డు సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహానికి బహుజన రచయితల వేదిక, సిఐటియు, కెవిపియస్ ఆధ్వర్యంలో వేదిక జిల్లా కన్వీనర్, తంగిరాల సోనీ, సిఐటియు మండల కార్యదర్శి బెజ్జం భూషణం, ప్రజా సంఘాల నాయకులు కర్ల రవికుమార్, శేషం స్వామి, చట్టి రవీంద్ర, గణపతి తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. బియస్పీ ఆధ్వర్యంలో యంపిటిసి బర్రె ఉదయ్‌కిరణ్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో అంబేద్కర్ చిత్రపటానికి సర్పంచ్ వేల్పుల సునీత, వైసిపి నాయకులు వేల్పుల శ్రీనివాసరావు, సిబ్బంది నాగులుమీరా, ఇల్లా సుబ్బారావు, శ్రీనివాస్, ఆనంద్ తదితరులు పూల మాలలు వేసి నివాళులర్పించారు. మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో యంపిపి షేక్ మలక్ బషీర్, యంపీడిఓ కె బాల శంకరరావు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-ఎ.కొండూరు:** చీమలపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కొత్తూరు సెంటర్లో అంబేద్కర్ విగ్రహానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు డీజే ఎండి ప్రసాద్, సిపిఐ మండల కార్యదర్శి మేకల్ డేవిడ్, టిడిపి నాయకులు మేకల రామారావు తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల స్కూల్ అసిస్టెంట్ జయ కుమారి, మహిళా కానిస్టేబుల్ తిరుపతమ్మ, అంగన్వాడీ కార్యకర్త బుజ్జమ్మ పాల్గొన్నారు. **ప్రజాశక్తి-మైలవరం:** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతిని మైలవరంలో ఘనంగా నిర్వహించారు. మదర్ థెరిస్సా చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షురాలు కోయసుధ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో చారిటబుల్ ట్రస్ట్ కోశాధికారి విజయలక్ష్మి, దారా మాధవి, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-వీరులపాడు:** కుల, మత రహిత ఆధునిక భారతదేశ కోసం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ తన జీవితం కాలం పోరాటం మరువలేనిదని ఎంపీపీ కోటేరు లక్ష్మి పేర్కొన్నారు. వీరులపాడు మండల పరిషత్ కార్యాలయం వద్ద అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం పోరాడిన మహానీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. **ప్రజాశక్తి-తిరువూరు:** సిపిఎం తిరువూరు శాంతినగర్ శాఖ ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతి నిర్వహించారు. సీనియర్ నాయ కులు ఎం.ప్రభాకరరావు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలేసి ఘనంగా నివాళుల ర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు పంతంగి శ్రీనివాసరావు, జెట్టి శ్రీనివాసరావు, పంబి లక్ష్మణరావు, మరకాల ప్రకాశరావు, ఎం.చింతయ్య, ఎస్.కె.సత్తార్, పి.తులసిరాణి, మేకల రవికుమారి, మేడూరు రమేష్, ఎస్.కె.జానిమియా తదితరులు పాల్గొన్నారు. వైసిపి అధ్యర్యంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే కె.రక్షణనిధి, నగర పంచాయతీ కార్యాలయంలో చైర్ పర్సన్ గత్తం కస్తూరిబాయి అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో అంబేద్కర్ చిత్రపటానికి సుందరయ్య విజ్ఞాన కేంద్రం కన్వీనర్ కె.పాపారావు పూలమాల వూసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ నాయకులు ఎం.ప్రభాకరరావు, ఎం.నాగేంద్రప్రసాద్, జెట్టి శ్రీనివాసరావు, కూరపాటి వెంకటరత్నం, కోడె రాంబాబు, భాస్కరరావు, పి. శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-వన్‌టౌన్:** మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాలులర్పించారు. ఈ కార్యక్రమంలో సాదరబోయిన ఏడుకొండలు, ఉమ్మడి వెంకటేశ్వరరావు, కామా దేవరాజు, గణపా రాము,పేరాబత్తుల రమణ, అమనుల ఖాన్, ఈగల సాంబ, మామిడి సత్యం, చెంచయ్య, పిల్ల వంశి, బాయన కనకారావు ,తుపాకుల రవణమ్మ, తుపాకుల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు. నాలుగు స్తంభాల సెంటర్ వద్ద ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి 44వ డివిజన్ కార్పొరేటర్ మైలవరపు రత్నకుమారి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర సహాయ కార్యదర్శి మైలవరపు దుర్గారావు, స్థానికనాయకులు వీరంకి సత్యనారాయణ, దాసి కెనడి, గల్లా భగవాన్ దాస్, కుంభ జోజ్జి, వల్లెపు రాము, వాడపల్లి రాజు, ముత్యాల రాంబాబు, దావాల బుజ్జి, గుంజ ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు. 50వ డివిజన్‌లో మాదిగ సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు పైడిముక్కల చక్రవర్తి అధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో స్థానిక వైసిపి నాయకులు పేటేటీ రాజమోహన్, దాడి జగన్, దాడి మురళి, టిడిపి డివిజన్ అధ్యక్షులు కొప్పుల గంగాధర్, గుండెపోగు అనీల్, సప్పా శ్రీను, పలివెల బుజ్జి, మైలేపల్లి రాజు, అనకాపల్లి ఆనంద్ రాజు, పైడి ముక్కల సరళ పాల్గొన్నారు.

వన్‌టౌన్‌లో...

ఎ.కొండూరులో...

తిరువూరులో...

11న గుడ్‌హెల్త్ రన్

ప్రజాశక్తి-హెల్త్ యూనివర్శిటీ: ప్రజలకు ఆరోగ్యం పట్ల అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో మణిపాల్ హాస్పటల్స్ ఆధ్వర్యంలో ఈనెల ఈనెల 11న నిర్వహించే గుడ్‌హెల్త్ రన్‌కు సంబంధించిన పోస్టర్, టీషర్టును ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు మంగళవారం ఆవిష్కరించారు. నగరంలోని కలెక్టర్ కాన్ఫరెన్స్‌హాల్ నందు జరిగిన కార్యక్రమంలో కలెక్టర్ డిల్లీరావు మాట్లాడుతూ ఆరోగ్యం పట్ల ప్రజలకు అవగాహన కల్పించేందుకు పలు కార్యక్రమాలను నిర్వహిస్తున్న మణిపాల్ హాస్పటల్స్ బృందాన్ని అభినందించారు. హాస్పటల్ డైరెక్టర్ కంటిపూడి సుధాకర్ మాట్లాడుతూ 5కె, 10కె రన్‌ను నిర్వహిస్తున్నామని తెలియచేశారు. రన్ ఆదివారం ఉదయం 6 గంటలకు నగరంలోని బిఆర్‌టిఎస్ రోడ్డులో జరుగుతుందన్నారు. ప్రస్తుతం ఉన్న బిజీ లైఫ్‌లో చాలా మంది ఆరోగ్యానికి అంత ప్రాధాన్యత ఇవ్వడం లేదన్నారు. దీనితో వయసుతో నిమిత్తం లేకుండా అనేక మంది రోగాల బారిన పడుతున్నారన్నారు ఈక్రమంలోనే ప్రజల్లో ఆరోగ్యం పట్ల అవగాహన కల్పించాలనే ఉద్దేశంతోనే ఈ రన్‌ను నిర్వహిస్తున్నామని తెలిపారు.

రిటైల్ ఫైనాన్స్‌లోకి శ్రీరామ్ ఫైనాన్షియర్స్

ప్రజాశక్తి-విజయవాడఅర్బన్: వాణిజ్య వాహనాల అతిపెద్ద ఫైనాన్షియర్ శ్రీరామ్ ఫైనాన్స్ రిటైల్ ఫైనాన్స్‌ను కూడా అందిస్తుందని, సంస్థ సీఈవో వై.ఎస్. చక్రవర్తి ఒక ప్రకటనలో తెలిపారు. ప్రస్తుతం శ్రీరామ్ ట్రాన్స్‌పోర్టు సంస్థ ట్రాన్స్‌ఫోర్ట్ ఫైనాన్స్ కంపెనీ, టూవీలర్ ఫైనాన్స్, సూక్ష్మ, చిన్న మధ్య తరహా సంస్థలకు రుణదాతదా శ్రీరామ్ సంస్థ ఉందన్నారు. ఇందులో భాగంగానే శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్‌ను విలీనం చేసుకుని శ్రీరామ్ ఫైనాన్స్ సంస్థ అతి పెద్ద సంఖ్యగా అవతరించిందని తెలిపారు. వినియోగదారులకు సులభంగా రుణాలు అందించేందుకు తమ సంస్థ కృషి చేస్తుందని తెలిపారు. ప్రస్తుతం 6.7 మిలియన్ల కష్టమర్లకు అవసరాలను తీరుస్తుందని పేర్కొన్నారు. స్వయం ఉపాధి పొందేవారు, ఎంఎస్ఎంఈ సంస్థలకు తగిన విధంగా ప్రోత్సాహం అందిస్తుందన్నారు. రానున్న కాలంలో మరింత మందికి రుణ అవసరాలను తీర్చనుందని తెలిపారు.

జిడిఎంఎంలో సెమీక్రిస్మస్ వేడుకలు

ప్రజాశక్తి-నందిగామ

నందిగామ జిడిఎంఎం ఇంజనీరింగ్ కాలేజి, సియోను ప్రార్ధనామందిరంలో గ్రాండ్ సెమీ క్రిస్మస్ వేడుకలు సోమవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్, మాజీ ఎంఎల్ఎ తంగిరాల సౌమ్య, కళాశాల అధినేత జివి ప్రసాద్‌రావు సెమి క్రిస్మస్ కేక్ కట్ చేశారు. తోటి వారికి తోడ్పాటునందించడమే క్రీస్తు బోధనల సారాంశం అని వక్తలు పేర్కొన్నారు. కులమతాలకు తావివ్వకుండా సత్ప్రవర్తనతో నడుచుకుంటూ తోటి వారికి తోడ్పాటునందించడమే ప్రభువైన యేసుక్రీస్తు బోధనల సారాంశమని, క్రిస్మస్ పండగ ఆచారాలకు సంబంధించిన పండుగ కాదని - ఆత్మీయతను పెంచే అనిర్వచనీయమైన అనుభవమని చెప్పారు. ముఖ్యంగా క్రీస్తు బోధనలు చూపిన మార్గం ప్రతి ఒక్కరికి అనుసరణీయమైనవని తెలిపారు. క్రీస్తు చూపిన మార్గంలో నడుచుకోవడం కొంత కష్టమైనప్పటికీ ఆచరించిన వారు అన్ని ఆటంకాలను అధిగమిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో జీడిఎంఎం విద్యాసంస్థల అధినేత జీవి ప్రసాదరావు, పాస్టర్లు సోయాన్‌రాజా, నవీన్, జయరాజు, లాయర్ మట్ట ప్రసాద్, వార్డు ఇన్చార్జి బండారు వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

25 కల్లా లెవెలింగ్ పనులు పూర్తి చేయాలి : కలెక్టర్

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

జగనన్న లే అవుట్లలో ఈనెల 25 కల్లా అప్రోచ్, అంతర్గత రోడ్లు, లెవెలింగ్ పనులు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ నుంచి వీడియోకాన్ఫరెన్స్ లో ఆయన ఇళ్ల నిర్మాణాలు, ప్రాధాన్యతా భవనాలు, గడప గడపకు మన ప్రభుత్వం

పనుల పురోగతిపై ఎంపీడీఓలు, తహశీల్దార్లు, ఇంజనీరింగ్ అధికారులతో మండలాల వారీగా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జగనన్న లేఅవుట్లలో అప్రోచ్, అంతర్గత రోడ్లు, లెవెలింగ్ పనులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. మున్సిపాలిటీ, పంచాయతీల సహకారంతో నీటి వసతి కల్పించడంతో పాటు విద్యుత్ సౌకర్యం ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. అన్ని పనులు పూర్తయిన లేఅవుట్లలో లబ్దిదారులు నిర్మాణాలు చేపట్టేలా ప్రోత్సాహం అందించాలన్నారు. అవసరమైన పనులకు టెండర్లను పిలవాలని, వచ్చిన వాటికి ఖరారు చేయాలని సూచించారు. జిల్లాలో 94 వేల ఇళ్లను నిర్మించాల్సి ఉండగా, కేవలం 7 వేలు మాత్రమే పూర్తయ్యాయని, మిగిలినవి వివిధ దశల్లో ఉన్నాయన్నారు. లబ్దిదారులకు రుణాల మంజూరు ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. ఇంజనీరింగ్ అధికారులు క్షేత్రస్థాయిలో లే అవుట్లను సందర్శించి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. అప్రోచ్ రోడ్ల నిర్మాణంలో గత 6 నెలలుగా ఎలాంటి పురోగతికి కృషి చేయని బంటుమిల్లి, పెదపారుపూడి మండలాల పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారుల సస్పెండ్‌కు కలెక్టర్ ఆదేశాలిచ్చారు. మండలాల్లో ఇంజనీరింగ్ అధికారుల పనితనంపై పర్యవేక్షణ లోపించిందని పంచాయతీరాజ్ ఎస్ఈ, ఈఈ లను కలెక్టర్ మందలించారు.ప్రాధాన్యతా భవనాలైన గ్రామ సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, వైయస్ఆర్ హెల్త్ క్లీనిక్ భవన నిర్మాణాలను నిర్దేశించిన లక్ష్యాల మేరకు పూర్తి చేయాలన్నారు. గన్నవరం, పామర్రు మండలాల్లో నిర్మాణాలు ఎక్కువ మొత్తంలో పెండింగ్లో ఉన్నాయని అందుకు ఆయా మండలాల ఎంపీడీఓలకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని కలెక్టర్ ఎస్ఈ పీఆర్‌ను ఆదేశించారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయా నియోజకవర్గాల శాసనసభ్యుల ద్వారా గుర్తించిన సమస్యలకు టెండర్ ఖరారైన వాటికి పనులను ప్రారంభించాలన్నారు. పమిడిముక్కల మండలంలో అందుకు సంబంధించిన ఒక్క పని కూడా ప్రారంభం కాలేదన్నారు. అందుకు వివరణ కోరగా సాంకేతిక సమస్య తలెత్తినట్లు అధికారులు కలెక్టర్‌కు తెలిపారు. డిఆర్వో ఎం.వెంకటేశ్వర్లు, బందరు ఆర్డీఓ ఐ.కిషోర్, హౌసింగ్ ఇన్చార్జి జివి.సూర్యనారాయణ, ఎస్ఈ పీఆర్ వీరాస్వామి, డిపిఒ నాగేశ్వరనాయక్, ఆర్ డబ్ల్యుఎస్ ఎస్ఈ సత్యనారాయణ, విద్యుత్ శాఖ డిఈఈ వెంకట కష్ణారెడ్డి, డిఎల్ ఓ సుబ్బారావు, ఇతర అధికారులు కలెక్టర్ తోపాటు ఉన్నారు.

గూడూరులో ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి-గూడూరు

సహాయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మోటేపల్లి రత్నరావు సహకారంతో ఉచిత మెగా మెడికల్ క్యాంప్‌ను మంగళవారం గూడూరు నిర్వహించారు. మండల పరిధిలోని పేద,మధ్య తరగతి

ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న జోగి రాజీవ్

ప్రజానీకం ఈ అవకాశాన్ని వినియోగించుకున్నారు. అను గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్‌కు చెందిన అనుభవజ్ఞులైన ప్రముఖ వైద్యులు ఈ క్యాంప్‌లో సేవలందించారు. బిపి, సుగర్, ఈ సీ జీ, ఎకో లాంటి పరీక్షలు కుశలవ సౌజన్యంతో ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు. అన్ని రకాల వ్యాధులను పరీక్షించి ఉచితంగా మందులు ఇచ్చారు. మంత్రి జోగి రమేష్ తనయులు జోగి రాజీవ్, స్థానిక ఎంపిపి, తహశీల్దారు, ఎంపీడీఓలతో పాటు ప్రజా ప్రతినిధులు, సహాయ ఫౌండేషన్ అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

కోర్టుకు గైర్హాజర్ : ఎస్ఐకు అరెస్ట్ వారెంట్

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్

మోటార్ వెహికల్ యాక్సిడెంట్ కేసులో కృష్ణాజిల్లా మొదటి జిల్లా కోర్టులో కోర్టు సమన్లు అందుకుని గైర్హాజరైన సబ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్‌కు అరెస్టు వారెంట్ జారీ చేస్తూ కృష్ణాజిల్లా మొదటి అదనపు జిల్లా జడ్జి చిన్నంశెట్టి రాజు మంగళవారం ఆదేశాలు జారీ చేశారు. బందరు తాలూకా పోలీస్ స్టేషన్ పరిధిలో 2017 జూన్ 6న హర్ష కాలేజీ వద్ద జరిగిన ప్రమాదంలో ప్రత్తిపాటి శ్రీధర్‌కు తీవ్ర గాయాలయ్యాయి. శ్రీధర్ తనకు నష్టపరిహారం కోసం కృష్ణాజిల్లా మొదటి అదనపు జిల్లా కోర్టులో మోటార్ వాహనాల చట్టం కింద నష్ట పరిహారం కోసం పిటిషన్ దాఖలు చేశారు. ఈ కేసులో ఎఫ్.ఐ.ఆర్ నమోదు చేసిన ఆనాటి ఎస్సై కే. శ్రీనివాసులుని డిసెంబరు ఆరో తేదీన కోర్టుకు హాజరై సాక్ష్యం చెప్పాలని కోర్టు సమన్లు జారీ చేసింది. సమన్లు అందుకున్న సబ్ ఇన్‌స్పెక్టర్ కోర్టుకు హాజరు కాకపోవటంతో న్యాయమూర్తి మంగళవారం అరెస్టు వారంటూ జారీచేశారు.

యువతిని ట్రాప్ చేసిన పాస్టర్

ప్రజాశక్తి-గన్నవరం

గన్నవరం మండలం ముస్తాబాద గ్రామం నుంచి వెళ్లిపోయిన బాలిక మిస్సింగ్ కేసును పోలీసులు ఛేదించారు. సిఐ కెవివిఎన్ సత్యనారాయణ మంగళవారం తెలిపిన వివరాల ప్రకారం నూజివీడు మండలం ఇల్లెందు గ్రామానికి చెందిన పాస్టర్ నాగేశ్వరరావు నూజివీడులో చర్చి నిర్వహిస్తున్నాడు. అతని భార్య చనిపోయింది. ఇద్దరు పిల్లలు ఉన్నారు. అయితే నూజివీడుకు చెందిన చర్చికి వచ్చే యువతికి దగ్గరయ్యాడు. క్రమంగా ఆమెను ప్రేమ వలలో దింపాడు. ఈ విషయాన్ని గమనించిన బాలిక తల్లిదండ్రులు ఆమెను ముస్తాబాద గ్రామంలోని బంధువుల ఇంటి వద్ద పెట్టారు. సదర విషయం తెలుసుకున్న పాస్టర్ ఎవరికీ తెలియకుండా ముస్తాబాదకు వచ్చి ఈనెల రెండో తేదీన యువతిని తీసుకెళ్లిపోయాడు. దీంతో బంధువులు గన్నవరం పోలీస్ స్టేషన్‌లో మిస్సింగ్ కేసు నమోదు చేశారు. తదుపరి ఫోన్ సమాచారం మేరకు వారిద్దరూ హైదరాబాదులో ఉన్నట్లుగా గుర్తించి సిబ్బందిని పంపి వారిద్దరిని గన్నవరం స్టేషన్‌కి తీసుకువచ్చామని సీఐ చెప్పారు. పాస్టర్‌పై కేసు నమోదు చేయాలని యువతి బంధువులు కోరినట్లు చెప్పారు.

బిసి కార్పొరేషన్లకు నిధులేవీ? : టిడిపి

ప్రజాశక్తి-యంత్రాంగం

రాష్ట్రంలోని వైసిపి ప్రభుత్వం 56 బిసి కార్పొరేషన్లు ఏర్పాటుచేసినా వాటికి నిధులివ్వకుండా తాత్సారం చేస్తూ నిర్వీర్యం చేస్తోందని పలువురు

మచిలీపట్నంలో

పమిడిముక్కలలో

నాయకులు విమర్శించారు. కలెక్టరేట్ : జగన్ ప్రభుత్వం 56 కార్పొరేషన్లను ఏర్పాటు చేసి ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయలేదని టిడిపికి చెందిన

అవనిగడ్డలో

మాజీ మంత్రి, కొల్లు రవీంద్ర, మాజీ పార్లమెంట్ సభ్యులు కొనకళ్ళ నారాయణరావు విమర్శించారు. స్థానిక లక్ష్మీ క్ష్మి టాకీస్ సెంటర్ లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బీసీలకు ఇదేమి ఖర్మ అంటూ నల్ల బ్యాడ్జీలు ధరించి జెండాలతో నిరసన వ్యక్తం చేశారు. బత్తిన దాస్, ఇలియాస్ పాషా,కుంచే నాని,లంకె నారాయణ ప్రసాద్, మరకాని సమతా కీర్తి, దేవరపల్లి అనిత, కాసాని భాగ్య రావు, పివి ఫణి కుమార్,చిల్లి ముంత ప్రవీణ్, శివకోటి రాజేంద్ర ప్రసాద్, నడకుదిటీ అర్జున, గుమ్మడి విద్యాసాగర్, లంకే శేషగిరిరావు, గోకుల శివ, కోమటి శ్రీనివాసరావు, అమ్మిరెడ్డి శివయ్య, చిన్నం శేఖర్, తలారి సోమశేఖర్, తలారి రాంబాబు, తిరుమణి నారాయణ, హసిం బేక్, త్రిపుర, లతీఫ్ ఫున్నిసా,కొక్కిలిగడ్డ రమేష్,కొల్లు హేమంత్, వీరమల్లు నాగరాజు పాల్గొన్నారు. **అవనిగడ్డ :** బీసీలకు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ఏమి మేలు చేశారని పిసి మహా సభలు నిర్వహిస్తున్నారని తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మండలి వెంకట్రామ్ ప్రశ్నించారు మంగళవారం ప్రభుత్వ వైఫల్యాలపై అవనిగడ్డ రాజీవ్ చౌక్ లో టిడిపి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. భారీ నిరసన ప్రదర్శన చేశారు. రాష్ట్ర మైనార్టీ సెల్ నాయకులు షేక్ బాబావాలి, జిల్లా బీసీ కార్యవర్గ సభ్యులు లుక్కా శ్రీనివాసరావు, మోర్ల శివకుమార్, చెన్ను గాంధీ చెన్ను, బాబురావు, పార్టీ అధికార ప్రతినిధి కొల్లూరు వెంకటేశ్వరరావు, యాసం చిట్టిబాబు, ఘంటసాల రాజమోహనరావు, బచ్చు రఘునాథ ప్రసాద్, పలువురు బీసీ సంఘం నేతలు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు. **పెడన :** వైయస్ జగన్ పాలనలో బీసీలకు ప్రాధాన్యత నామమాత్రమే అని బీసీలకు ప్రచార ఆర్భాటం తప్ప ఒరిగిన ప్రయోజనం ఏమీ లేదని రాష్ట్ర బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బొడ్డు వేణుగోపాలరావు విమర్శించారు. ఈ కార్యక్రమంలో బిసి నాయకులు అనుముల పూర్ణచంద్రరావు తదితరులు పాల్గొన్నారు. **పమిడిముక్కల :** రాష్ట్ర ప్రభుత్వం అన్ని తరగతి ప్రజలపై మోయలేని భారాలు మోపుతోందని టిడిపి నియోజకవర్గ ఇంచార్జ్ వర్ల కుమార్‌రాజా మాట్లాడారు. పమిడిముక్కల మండలంలోని అమీనాపురం గ్రామంలో ‘ఇదేం కర్మ రాష్ట్రానికి అనే కార్యక్రమం జరిగింది. టిడిపి నాయకులు ఎర్రబోతున్న, సురేష్, ఉమామహేశ్వరరావు, శంకర్రావు, జక్క శ్రీనివాసరావు, లక్ష్మీనారాయణ, శ్రీనివాసరావు చర్చలు పాల్గొన్నారు

గన్నవరం : జగన్ మళ్ళీ గెలిస్తే రాష్ట్ర సర్వనాశనం అవుతుందని టిడిపి ఎమ్మెల్సీ బచ్చుల అర్జునుడు విమర్శించారు. మంగళవారం ఉంగుటూరు మండలంలోని పొట్టిపాడు, ఆత్కూరు గ్రామాల్లో ‘ఇదేం కర్మ మన రాష్ట్రానికి’ కార్యక్రమంలో ఎమ్మెల్సీ బచ్చుల అర్జునుడు మాట్లాడారు. గన్నవరం నియోజవర్గ తెలుగు యువత ఉపాధ్యక్షులు తాటిపాముల నాగయ్య ,గ్రామ పార్టీ సెక్రటరీ కర్నాటి మణికంఠ సాయి, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు చిరుమామిళ్ల సూర్యం, నియోజకవర్గం బీసీ సెల్ కార్య నిర్వహణ కార్యదర్శి వేమారెడ్డి శ్రీనివాసరావు, గుండపనేని సురేంద్ర ,కొలుసు శ్రీనివాసరావు ,మారం అయోధ్య రామయ్య ,వీసం ఏడుకొండలు ,గ్రామ పార్టీ కార్యదర్శి షేక్ మీరావలి, గర్నేపల్లి చంద్రయ్య,ఆత్కూరు గ్రామ పార్టీ ప్రెసిడెంట్ అట్లూరు రామ్ కిరణ్ తాతినేని సజన రావు తమ్మిరెడ్డి సాంబశివరావు విజయ్ దేవినేని సురేష్ ,క్లస్టర్, యూనిట్ ఇన్చార్జ్ ,బి ఎల్ ఏ తదితరులు పాల్గొన్నారు..

ఉంగుటూరులో

మండలి వెంకట్రామ్ ఆర్థిక సాయం

ప్రజాశక్తి- అవనిగడ్డ

పంచాయతీ పరిధిలోని రెండో వార్డులో ఇటీవల మృతి

గోపాలకృష్ణ కుటుంబ సభ్యులకు మండలి బుద్ధప్రసాద్ పరామర్శ

చెందిన సైకం గోపాలకృష్ణ కుటుంబానికి టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు మండలి వెంకట్రామ్ రూ.18,500 ఆర్థిక సహాయం అందజేశారు. మంగళవారం మాజీ ఉపసభాపతి మండలి బుద్ధ ప్రసాద్ తో కలిసి వెళ్లి ఆ కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా వెంకటరమణ మాట్లాడుతూ చేతికి అంది వచ్చిన కుమారుడు వారి తల్లిదండ్రులకు దూరమవడం చిన్న వయసులో కిడ్నీలు సరిగ్గా పనిచేయక గోపాలకృష్ణ మతి చెందడం ఎంతో బాధాకరమన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు యాసం చిట్టిబాబు, జిల్లా అధికార ప్రతినిధి కొల్లూరు వెంకటేశ్వరరావు, బండే రాఘవ, మతి శ్రీనివాసరావు, రాష్ట్ర బీసీ నాయకులు షేక్ బాబావాలి, స్థానిక బీసీ నాయకులు లుక్కా శ్రీనివాసరావు, మైల హరిబాబు, నాగిడి గోవిందరాజులు, సైకం శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

60 మందికి అన్నదానం

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు

మండలంలోని విన్నకోట శివారు సుబ్బి చెరువు గ్రామంలో సాయిబాబా మందిరం వద్ద లయన్స్ క్లబ్ ఆఫ్ గుడ్లవల్లేరు వారి ఆధ్వర్యంలో కొడాలి వెంకటేశ్వరరావు జ్ఞాపకార్థం అన్నదాన కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించినట్లు లయన్స్ క్లబ్ అధ్యక్షులు సింగంశెట్టి ఆదినారాయణ తెలిపారు. ఆ గ్రామానికి చెందిన 60 మంది నిరుపేదలకు అన్నదానం, రగ్గుల పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ ప్రతినిధులు జీఎస్ బోస్, వై పి సి ప్రసాద్, పి రవికుమార్, శ్రీరామమూర్తి, ఫణి గోపాల్, పరంధామయ్య, మోహన్ రావు, విశ్వం కొడాలి రామ్మోహన్ లు పాల్గొన్నారు.

అన్నదానం చేస్తున్న నిర్వాహకులు

ఆటో యూనియన్ నాయకులు వెంకట రమణకు నివాళి

ప్రజాశక్తి - విజయవాడ : విజయవాడ సిటీ ఆటో వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఆర్టీసీ బస్టాండ్ ఏరియా అధ్యక్షులు త్రిపురాణ వెంకటరమణ వర్ధంతి సభ మంగళవారం విజ్జి చిన్నారావు అధ్యక్షతన జరిగింది. ఈసభల యూనియన్ నగర గౌరవాధ్యక్షులు దోనేపూడి కాశీనాథ్ మాట్లాడుతూ వెంకటరమణ 25 ఏళ్లపాటు ఆటో వర్కర్స్ యూనియన్‌లో పనిచేసి బస్టాండ్, ఆటోస్టాండ్‌లో యూనియన్ విస్తరణకు కృషి చేశారన్నారు. ఆటో కార్మికుల సమస్యల పరిష్కారానికై నిరంతరం కషి చేశారని గుర్తుచేశారు. ఆయనలేని లోటు పూడ్చలేనిదన్నారు. ఈ సభలో విజయవాడ సిటీ ఆటో వర్కర్ యూనియన్ తూర్పు సిటీ ప్రధాన కార్యదర్శి బి.రూమ్ కుమార్, పలిశెట్టి వెంకన్న రాఘవ, విజ్జి భాస్కరరావు, ఐఎఫ్‌టియు నుంచి మానవ శ్రీను, గంగాధర్, టిఎన్టీసి నాయకులు పాల్గొని నివాళులర్పించారు. కంట్రోల్ రూమ్ ఆటో స్టాండ్ నుండి ఆటో శాఖ కార్యదర్శి ఎస్. అనీల్, గోపి, ఎం.చందు నూకరాజు, షిరిడి ఆటో స్టాండ్ నేతలు నివాళులర్పించారు.



తానా అంతర్జాతీయ కార్టూన్ల పోటీల కరపత్రం ఆవిష్కరణ

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : భాష ఒక జాతి జీవం అని నమ్ముతూ తెలుగు భాష దీప్తిని, తెలుగు కార్టూన్ కీర్తిని ప్రపంచవ్యాప్తంగా చాటేందుకు అంతర్జాతీయ కార్టూన్ల (వ్యంగ్యచిత్ర) పోటీలు నిర్వహిస్తున్నట్లు ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) ప్రపంచ సాహిత్యవేదిక నిర్వాహకులు డాక్టర్ ప్రసాద్ తోటకూర తెలిపారు. మంగళవారం బెంజిసర్కిల్ సమీపంలో గల సర్వోత్తమ గ్రంథాలయం ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ- తానా తొలిసారిగా అంతర్జాతీయ తెలుగు కార్టూన్ (వ్యంగ్యచిత్రాలు) పోటీలు-2023 నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వ్యక్తులను, రాజకీయ పార్టీలను, మతాలను కించపరిచేలా కార్టూన్లు ఉండకూడదన్నారు. వ్యవస్థలోని లోపాలను తెలియజేస్తూ తెలుగు భాష, సంస్కృతుల గొప్పతనాన్ని సమాజానికి తెలియపరిచే విధంగా కార్టూన్లు పంపాలన్నారు. పోటీకి వచ్చిన కార్టూన్ల నుండి 12 అత్యుత్తమ కార్టూన్లను ఎంపిక చేసి, ఒక్కో కార్టూనుకు రూ.5 వేలు, మరో 13 ఉత్తమ కార్టూన్లకు ఒక్కొక్క దానికి రూ.3 వేల చొప్పున నగదు బహుమతులు అందించనున్నట్లు తెలిపారు. ఇతర వివరాలకు 9154555675, 98852 89995 నెంబర్లలో సంప్రదించవచ్చని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో కార్యనిర్వాహక సభ్యులు కళాసాగర్, కలిమిశ్రీ, జాకీర్లు పాల్గొన్నారు.

జనహిత ఆధ్వర్యాన అంబేద్కర్ వర్ధంతి

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : యలమంచిలి కాంప్లెక్స్ ఆవరణలో జనహిత వేదిక ఆధ్వర్యాన భారతరత్న డాక్టర్ బిఆర్.అంబేద్కర్ 66వ వర్ధంతి సభ నిర్వహించారు. ఈ సభకు జనహిత వేదిక అధ్యక్షులు యు.ఎ.నేతాజీ అధ్యక్షత వహించారు. అంబేద్కర్ చిత్రపటానికి ఎస్ఆర్ఆర్ కళాశాల రిటైర్డు ప్రిన్సిపాల్ ఎం.జగన్మోహనరావు పూలమాలవేసి ఘట నివాళులర్పించారు. ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ ఎన్.మాధవ్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఆంధ్రా ఆర్ట్స్ అకాడమీ కార్యదర్శి గోళ్ల నారాయణరావు, డాక్టర్ యు.తారక ప్రసాద్, మాదిగాని గురునాథం, చింతా వెంకటేశ్వర్లు, ఎస్.కృష్ణ, పి.వెంకటేశ్వరరావు, మధురాములు, పున్నయ్య, వెంకట నారాయణ, డిటిసి ప్రతాప్, జి.రవి తదితరులు పాల్గొన్నారు. కార్యదర్శి కె.ఆదిశేషారావు వందన సమర్పణ చేశారు. ఈ సందర్భంగా పండ్లు, స్వీట్లు, పలహారాలు పంపిణీ చేశారు.

'ఠాగూర్'లో

విజయవాడ : ఠాగూర్ స్మారక గ్రంథాలయంల అంబేద్కర్ వర్ధంతి కారక్రమం నిర్వహించారు. కృష్ణాజిల్లా గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్ తిప్పరమల్లి జమల పూర్ణమ్మ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. గ్రేడ్-1 లైబ్రేరియన్ రమాదేవి, గ్రేడ్ -2 రామచంద్రుడు పాల్గొన్నారు.

జగనన్న స్థలాల్లో అవకతవకలపై ఎంఎల్ఎ వంశీకి ఫిర్యాదు

ప్రజాశక్తి ప్రజాశక్తి - విజయవాడు రూరల్ : జగనన్న నివేశన స్థలాల మంజూరులో అవకతవకులు జరిగాయని, అర్హులైన పేదలకు స్థలాలు ఇవ్వలేదని, తమకు న్యాయం చేయాలని లబ్ధిదారులు గన్నవరం ఎమ్మెల్యే డాక్టర్ వల్లభనేని వంశీమోహన్‌ను వేడుకున్నారు. మంగళవారం గ్రామంలో జరిగిన గడప గడపకు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.

SRI DURGA MALLESWARA SIDDHARTHA MAHILA KALASALA

VIJAYAWADA-10, PH:(0866)2470912, email: sdmsmk@yahoo.co.in

(Affiliated to Krishna University),College with potential for excellence award by the UGC,Re-accredited at level A++ by the NAAC,ISO 9001:2015 Certified Institution

(Sponsored by: Siddhartha Academy of General & Technical Education, Vijayawada -10)

SPOT ADMISSIONS IN UNDER-GRADUATE PROGRAMMES

Vacant seats in all Under Graduate Programmes will be filled through "on the spot admissions" on 7th, 8th and 9th December, 2022 in accordance with the guidelines issued by OAMDC. Candidates who have not joined anywhere are required to be present with all their original certificates, Tuition fee prescribed for the course selected and a processing fee of Rs.400/- for admissions on 07.12.2022 and Rs.500/- if admissions are made on 8th and 9th December, 2022. It is informed that there will be no fee reimbursement for admissions made "on the spot". Visit college website http://siddharthamahila.ac.in for details of vacant seats in courses.

Contact on **0866-2470912** between 10.00 a.m. and 5.00 p.m.for any Information.

Vijayawada, Dt:06-12-2022 (Sd/-) **Principal**

మొదటి పేజీ తరువాయి

టిడిపి పెనమలూరు అభ్యర్థి ఎవరు?

పట్టించుకోలేదనే అభిప్రాయంతో కార్యకర్తలు ఉన్నారు. తరచూ అవినీతి వివాదాలకు కేంద్ర బిందువుగా ఉంటున్నారని విమర్శిస్తున్నారు. ఇందుకు గతంలో జరిగిన పెదపులిపాక ఇసుక క్వారీ వ్యవహారాన్ని గుర్తుచేస్తున్నారు. గ్రామానికి చెందిన ట్రాక్టర్లను క్వారీలోకి అనుమతించకపోవడంతో అప్పట్లో పార్టీ కార్యకర్తల మధ్య విభేదాలు పొడచూపాయి. ఈ వ్యవహారంలోనే చోడవరం ఇసుక క్వారీ వద్ద అప్పటి ఎసిపి కోయ ప్రవీణ్‌తో బోడె వాగ్వాదానికి దిగడం చర్చనీయాంశమైంది. కంకిపాడు మండలం జగన్నాథపురం గ్రామంలోని 23 ఎకరాల్లో సిఆర్‌డిఎ అనుమతిలేకుండా అనధికారిక లేఅవుట్లు వేసి విక్రయించారని కూడా కార్యకర్తలు ఆరోపిస్తున్నారు. ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన వైసిపి ప్రజాప్రతినిధి ఆ లేఅవుట్‌ను ధ్వంసం చేయడం కూడా అవమానకరంగా ఉందన్న అభిప్రాయంతో ఉన్నారు. వణుకూరులో జగనన్న గృహాల కోసం సేకరించిన భూమి వ్యవహారంలోనూ భూ యజమానులను ఒప్పించడంలో లోపాయికారిగా ఆయన పాత్ర కూడా ఉందన్న అభిప్రాయంతో టిడిపి కార్యకర్తలున్నారు. ఇంకా యనమలకుదురులో అనధికారంగా, నిబంధనలకు విరుద్ధంగా చేపట్టిన నిర్మాణాలపైనా ఆయన ప్రమేయం ఉన్నట్లుగా కొందరు కార్యకర్తలు ఆరోపిస్తున్నారు. ఈనేపథ్యంలోనే గత ఎన్నికల్లో ఓటమి పాలయ్యారన్న విమర్శలున్నాయి. అయినా ఈసారి కూడా టికెట్ సాధించాలన్న ఆలోచనతో తన ప్రయత్నాలను ముమ్మరం చేశారు. తన సారథ్యంలో నియోజకవర్గంలో పార్టీ బలంగా ఉందనే సంకేతాలను అధిష్టానానికి పంపుతున్నారు. అయితే నియోజకవర్గ పరిధిలోని ఉయ్యూరుకు చెందిన మాజీ ఎంఎల్‌సి వైవిబి రాజేంద్రప్రసాద్‌తో ఉన్న విభేదాలను ఆయన ఏవిధంగా పరిష్కరించుకుంటారో వేచి చూడాలి.

కృష్ణాజిల్లాను ప్రగతిపథంలోకి తీసుకెళ్లాలి

సదుపాయం రక్షింగా పెట్టుకుని ఇప్పటివరకు 2.35 లక్షల మంది రైతులకు 3,473 కోట్ల రూపాయలు రుణ సహాయం అందించినట్లు తెలిపారు. 4వ స్థాయి సంఘ సమావేశం విద్య వైద్యం పై జరిగిన సమీక్షా సమావేశంలో నందిగామ ఎంఎల్ఎ జగమోహన్ రావు రెసిడెన్షియల్ గురుకుల పాఠశాల విద్యార్థుల భోజనానికి ఖర్చు చేస్తున్న నిధులపై అసంతప్తి వ్యక్తం చేశారు. అనంతరం జిల్లా వైద్య ఆరోగ్య, శాఖ సమీక్ష జరిగింది. 1వ స్థాయి స్థాయి సంఘ సమావేశంలో జిల్లా ప్రజా పరిషత్ స్థాయి సంఘ ఎజెండాలు, అధ్యక్షుల అనుమతితో ప్రవేశపెట్టబడిన ఇతర అంశాలను చర్చించారు. 5వ స్థాయీ సంఘ సమావేశంలో స్త్రీ సంక్షేమం, రక్షణ గూర్చి చర్చించారు. 6వ స్థాయీ సంఘం జిల్లా సాంఘిక సంక్షేమ శాఖలో జరిగిన ప్రగతిపై చర్చించారు. 7 వ స్థాయి సంఘ సమావేశంలో వివిధ శాఖలపై చర్చ జరిగింది. ఈ కార్యక్రమంలో జెడ్‌పి సిఇఒ జి.శ్రీనివాసరావు, జిల్లా పంచాయతీ అధికారి నాగేశ్వర్ నాయక్, సాంఘిక సంక్షేమ శాఖ ఉపశంచాలకులు కె.సరస్వతి, ఏడి మైన్స్ రామచంద్రన్, జెడ్‌పిటిసిలు, కో ఆప్షన్ సభ్యులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

నేడు నగరంలో ట్రాఫిక్ మళ్లింపు

చేరుకోవాలి. సిటీ బస్ టెర్మినల్ నుండి ఇబ్రహీంపట్నం వెళ్లే సిటీ బస్సులు బస్‌స్టేషన్ మధ్య గేటు నెం.5 నుండి రాజీవ్ గాంధీ పార్కు, కనక దుర్గా ఫ్లైఒవేర్ - స్వాతి జంక్షన్ నుండి ఇబ్రహీంపట్నం వైపు వెళ్లారు. హైదరాబాదు నుండి విజయవాడ మీదగా విశాఖపట్నం వెళ్లే వాహనాలు ఇబ్రహీంపట్నం వద్ద నుండి జి కొండూరు, మైలవరం, నూజివీడు మీదగా హనుమాన్ జంక్షన్ వైపునకు మళ్లిస్తారు. విశాఖపట్నం - చెన్నై మధ్య వాహనాలు హనుమాన్ జంక్షన్ బైపాస్ మీదుగా గుడివాడ, పామర్రు, అవనిగడ్డ - రేపల్లె బాపట్ల చీరాల త్రోవగుంట ఒంగోలు జిల్లా మీదుగా రెండు వైపులా మళ్లిస్తారు. గుంటూరు - విశాఖపట్నం వైపు వెళ్లే వాహనాలను బుడంపాడు వద్ద, తెనాలి, వేమూరు, కొల్లూరు, వెల్లటూరు జంక్షన్, పెనుమూడి బ్రిడ్జి మీదుగా అవనిగడ్డ, పామర్రు గుడివాడ హనుమాన్ జంక్షన్ మీదుగా విశాఖపట్నం వైపునకు మళ్లిస్తారు. చెన్నై - హైదరాబాద్ మధ్య వాహనాలను మేదరమెట్ల, అద్దంకి, పిడుగురాళ్ల నడికుడి, మిర్యాలగూడ, నల్గొండ, నార్కెట్‌పల్లి మీదుగా హైదరాబాద్‌కు మళ్లిస్తారు.

తెగుళ్లబారిన మిర్చి

వ్యవసాయ శాఖ అధికారుల కనీసం రైతుల వైపుకన్నెత్తి చూడటం లేదు. తెగుళ్ల బారిన పడ్డ పంటలను కనీసం అధికారులు పరిశీలించలేదు. తెగుళ్ల నివారణ అవసరమైన పురుగు మందులను ప్రభుత్వం సబ్సిడీ పై రైతులకు అందుబాటులోకి తీసుకు వచ్చి ఆదుకోవాలని కౌలు రైతుల సంఘం జిల్లా కార్యదర్శి చనుమోలు సైదులు డిమాండ్ చేశారు. అలాగే మిర్చి పంట తెగుళ్ల బారిన పడి దిగుబడులు రానందున, ప్రభుత్వం నష్టపరిహారం అందించి ఆదుకోవాలని కోరారు.

మహారాజశ్రీ సీనియర్ సివిల్‌జడ్జి కోర్టు, అవనిగడ్డ
ఇ.పి. నెం. 45/2019 ఇన్ ఓ.యస్. 83/2015

బిట్వీన్ :
పుప్పాల శివాజి ... డిహెచ్‌ఆర్
వర్సెస్
దామెర్ల రవీంద్రరావు, తండ్రి : గోపాలకృష్ణయ్య, ఆర్/ఓ. అవనిగడ్డ గ్రామం మరియు మండలం
... జెడిఆర్

పై కోర్టునందు పైన పేర్కొన్న డిహెచ్‌ఆర్ పై నెంబరు ఇ.పి.ని మీపై దాఖలు చేసుకొని మీకు ఆర్డర్ 21 రూల్ 52 సిపిసి క్రింద నోటీసు జారీ నిమిత్తం శ్రీ కోర్టువారి ఉత్తర్వులననుసరించి ఎన్నిమార్లు నోటీసులు పంపిననూ మీరు సదరు నోటీసు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున, మీపై సదరు నోటీసు అమలు నిమిత్తం ఈ పేపరు పబ్లికేషను ద్వారా నోటీసు అమలు చేయటమైనది. కావున మీరు ది. 12-12-2022 ఉదయం 10-30 గం.లకు పై కోర్టు నందు స్వయంగా గానీ, ప్లీడరుగారి ద్వారా గానీ, హాజరు అయి ఏమైనా ఆక్షేపణలున్న తెలియపరచవలెను. లేనిచో శ్రీ కోర్టువారు పై కేసును మీ పరోక్షమున తీర్మానించబడును.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వులననుసరించి)

వాయిదాతేది:12-12-2022

పేర్ల రామచంద్రారవు,
న్యాయవాది, అవనిగడ్డ.
సెల్ : **9492107729**

అవనిగడ్డ
ది.6-12-2022

నోటీసు

మహారాజశ్రీ పెద్దాపురం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఇ.పి.నెం. 60/2018
ఓ.ఎస్.నెం. 302/2009

బిట్వీన్:
పోలిన రాధాకృష్ణ (డైడ్) వగైరాలు **...డి. హెచ్. ఆర్స్**
మరియు
మద్దూరి వీరమ్మ (డైడ్) వగైరాలు **...జె. డి. ఆర్స్**

నోటీసు

టు: జె.డి.ఆర్-3: నరాలశెట్టి బేబి, భర్త: బ్రహ్మాజీరావు, వయస్సు 44 సం॥లు, డో.నెం. 10-2, రామకృష్ణ నగర్, విజయవాడ.

పై నెంబరు కేసులో దావా షెడ్యూలు దాఖలా ఆస్థికి సరియైన క్రియ దస్తావేజు వ్రాయించి ఇమ్మనమని కోరుచూ డి.హెచ్.ఆర్.లు పై నెంబరు కేసువేసి మీకు పలుమార్లు నోటీసు పంపినా మీరు అందుకొనక కాలయాపన చేయుచున్నందున పై నెంబరు కేసులో మీ హాజరు నిమిత్తం **ది.15-12-2022వ తేదీకి పై కోర్టు వారి ఎదుట ఉదయం గం॥ 10:30 ని॥లకు స్వయంగా గాని, లాయరు గారి ద్వారా గాని హాజరు అయ్యి మీకు ఏమైనా ఆక్షేపణలు ఉన్న ఎడల తెలియజేయవలెను.** లేనిచో పై గ్రంథము మీ పరోక్షమున తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

డి.వి.ఎస్.రవికుమార్
ఆర్.వి.విజయలక్ష్మి
అడ్వకేట్స్, డో.నెం.2-8-12/7,
రామారావుపేట, పెద్దాపురం.
సెల్: 98496 48096

BEFORE THE HON'BLE DEBTS RECOVERY TRIBUNAL

Ground & 1st floor, Sri Narayana Bhawan,
Sai Baba Street, Dabagardens, Visakhapatnam - 530020

O.A.No.836 of 2022

Between :
Punjab National Bank,
Gurunanak Colony Branch, Vijaywada.
Represented By Its Chief Manager B.Someswara Rao ... **Applicant**

Versus

1.M/s Kamadhenu Trenz Enterprises Pvt Ltd.,
Rep by its Managing Director Sri Kode Yugandhar and 3 others
... **Defendants**

NOTICE TO
D1. M/s Kamadhenu Trenz Enterprises Pvt Ltd.,Rep by its Managing Director **Sri Kode Yugandhar,** S/o Babu Rao, Door No.24-25-58, BRTS Road, Durgapuram, Vijayawada-520003.
Address Also at: D.No:59/A-28-3/1, 1st Floor More super market, Gurunanak Colony, Vijayawada, Krishna-10
D3. Shri K.V.V.Durga Prasad, S/o Surya Prakasarao, Door No. 20F-11-11, Peddinti vari Street, Kothapet, Eluru-534002.

SUMMONS/NOTICE BY WAY OF PAPER PUBLICATION FOR SHOWING CAUSE AS TO WHY THE RELIEF PRAYED FOR SHOULD NOT BE GRANTED

1. WHEREAS THE applicant has instituted an application U/s 19 of the Recovery of Debts Due to Banks and Financial Institution Act, 1993 against you for the recovery of sum mentioned therein together with current and future interest and other reliefs. You are hereby summoned to appear and file written statement before this Tribunal at **10.30 a.m** or at such time immediately thereafter according to the convenience of Tribunal on **18-01-2023** to answer the claim.
2. A copy of the application is enclosed herewith. The copies of the annexure are also enclosed. You are directed to collect the annexure on your appearance before the Tribunal.
3. If you intend to file any documents, you may file the same with a list along with the written statement.
4. You should file your registered address and a memo of appearance when you enter appearance before the Tribunal either in person or by a Pleader/Advocate duly instructed.
5. Take notice that, in default of your appearance on the day mentioned herein before, the proceeding will be heard and determined in your absence.

Given under my hand and seal of this Tribunal on this 05th Day of December, 2022

Signature of the Officer
Authorised to issue Summons

సిబ్బంది సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యత : ఎస్‌పి

ప్రజాశక్తి - మచిలీపట్నం అర్బన్

హోంగార్డులకు విధుల కేటాయింపు, సిబ్బంది సంక్షేమానికి ప్రముఖపాత్ర పోషిస్తామని జిల్లా ఎస్పీ పి.జాషువా హామీ ఇచ్చారు. మంగళవారం స్థానిక జిల్లా పోలీస్ పేరెడ్ మైదానంలో 60వ హోంగార్డ్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. జిల్లా ఎస్పీ పి. జాషువా తొలుత గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్పి జాషువా మాట్లాడుతూ 1963లో స్వచ్ఛంద వ్యవస్థగా ఆవిర్భవించిన హోంగార్డ్స్ వ్యవస్థ పోలీస్‌శాఖలో అంతర్భాగంగా మారిపోయిందన్నారు. పోలీసులతో సమానంగా హోంగార్డ్స్ అందిస్తున్న సేవలు అభినందనీయమని చెప్పారు. క్లిష్ట తరమైన విధులను సైతం అలవోకగా నిర్వహిస్తున్నారని కొనియాడారు. క్రమశిక్షణను అవలంబిస్తూ పోలీస్ శాఖ ప్రతిష్టను పెంపొందించేలా విధులు నిర్వర్తించాలని,ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని కోరారు. అంకితభావంతో పని చేస్తూ, అవినీతి, అక్రమాలకు దూరంగా ఉంటూ పారదర్శకంగా విధులు నిర్వర్తించాలని సూచించారు. జిల్లాలో మొత్తం 852 మంది హోంగార్డులు సేవలు అందిస్తున్నారని తెలిపారు. అందులో 560 మంది శాంతి భద్రతల పరిరక్షణ, ట్రాఫిక్ రెగ్యులేషన్, నేర పరిశోధన, నియంత్రణ, పోలీసు అంతర్గత భద్రత, పోలీసు వాహనాల డ్రైవర్లు, కంప్యూటర్ ఆపరేటర్లుగా పనిచేస్తున్నారన్నారు. 17 మంది హోంగార్డ్స్ సముద్ర తీర ప్రాంతాలలో మెరైన్ పోలీసు స్టేషన్లలో గస్తీ విధులు నిర్వహిస్తున్నారని వివరించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు సంబంధించిన 18 సంస్థల యందు 292 మంది డిప్యూటేషన్ విధానంలో విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. అనంతరం హోంగార్డ్స్ ఆటల పోటీల్లో విజేతలైన ఎస్పీ చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేశారు. తదుపరి జిల్లా పోలీస్ పెరేడ్ మైదానం నుండి లక్ష్మీ టాకీస్ సెంటర్ మీదుగా నిర్వహించిన ర్యాలీలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) ఎన్ వెంకట రామాంజనేయులు, అడిషనల్ ఎస్పీ (ఎ ఆర్) ఎస్ వి డి ప్రసాద్, డీఎస్పీలు, ఇన్స్పెక్టర్లు, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, సబ్ ఇన్‌స్పెక్టర్లు, రిజర్వ్ సబ్ ఇన్‌స్పెక్టర్లు, సిబ్బంది హాజరయ్యారు.

గౌరవ వందనాన్ని స్వీకరిస్తున్న ఎస్‌పి పి.జాషువా

11న ఐక్య క్రిస్మస్ వేడుకలు

ప్రజాశక్తి-కోడూరు

కోడూరులోని నరసింహపురం గ్రామం వెళ్లే రహదారిలోని సంత మార్కెట్ గ్రౌండ్‌లో ఆదివారం కోడూరు మండల దైవ సేవకుల ఆధ్వర్యంలో ఐక్య క్రిస్మస్ వేడుకలు జరగనున్నాయి. మంగళవారం కోడూరు గ్రామపంచాయతీ పరిధిలోని ఇస్మాయిల్ బేగ్ పేట గ్రామంలోని చర్చి వద్ద కోడూరు

కరపత్రాలను ఆవిష్కరిస్తున్న ప్రతినిధులు

మండలంలోని దైవ సేవకుల సారధ్యంలో కరపత్రాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ ఈ వేడుకల్లో వర్తమానికులుగా ఒంగోలుకు చెందిన క్రైస్ట్ జీసస్ మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు బ్రదర్ జి.ఆర్.సిరిల్ ఖన్నా, ఆత్మీయ అతిథులుగా అక్షయ దెవలపర్స్ స్వచ్ఛంద సంస్థ అధినేత మాదివాడ వెంకట కృష్ణారావు పాల్గొంటారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దైవ సేవకులు లాబాను, కోట ప్రసాద్, స్టీఫెన్ బాబు, తిమోతి క్రీస్తు దాస్, ఏసుబాబు పాల్గొన్నారు.

పరిమితికి మించి ప్రయాణీకులను ఎక్కించుకోవద్దు

ప్రజాశక్తి-చల్లపల్లి

పరిమితికి మించి వ్యవసాయ కూలీలను ఆటోల్లో ఎక్కించుకొని ప్రమాదాలు కొనితెచ్చుకోవద్దని చల్లపల్లి ఎస్ఐ డి.సందీప్ ఆటో డ్రైవర్లకు హితవు పలికారు. చల్లపల్లి పరిసర ప్రాంతాలతో పాటు చుట్టుపక్కల మండలాల్లో ప్రస్తుతం ప్రస్తుతం వరి కోతలు ముమ్మరంగా కొనసాగడంతో ఒక్కో ఆటోలో 15 నుండి 30మంది కూలీలు కిక్కిరిసి ప్రయాణం చేస్తున్నారన్నారు. పరిమితి మించి ఆటోలో ప్రయాణం చేయటం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయన్నారు. వ్యవసాయ కూలీలు

వాహనదారులకు సూచనలు ఇస్తున్న ఎస్‌ఐ డి.సందీప్

ప్రయాణిస్తున్న పలు ఆటోలు ప్రమాదాలకు గురై పలువురు తీవ్రంగా గాయపడిన సంఘటనలు జరిగాయన్నారు. ఈ సీజన్లో వరి కోతలు ఊపందుకుంటున్న సమయంలో మంగళవారం ఉదయం చల్లపల్లిలో మూడు రూట్లలో మూడు పోలీసు బృందాలను ఏర్పాటుచేసి అధిక లోడుతో వస్తున్న ఆటో డ్రైవర్లను, కిక్కిరిసి ప్రయాణిస్తున్న వ్యవసాయ కూలీలను ఆపి వారికి ప్రమాదాలపై కౌన్సిలింగ్ ఇచ్చారు. నిబంధనల ప్రకారం ప్రతి ఆటోలో కచ్చితంగా పరిమిత సంఖ్యలో మాత్రమే కూలీలతో ప్రయాణించాలని హెచ్చరించారు.నిబంధనలను అతిక్రమించిన 30 ఆటోలకు జరిమానా విధించినట్లు ఎస్ ఐ డి సందీప్ తెలిపారు

చలపతిరావు భౌతికకాయానికి అంతిమ వీడ్కోలు

ప్రజాశక్తి-గన్నవరం

గన్నవరం మండలం ముస్తాబాద గ్రామానికి చెందిన సిపిఎం సీనియర్ నాయకులు అడుసుమిల్లి చలపతిరావు భౌతిక కాయానికి అంతిమయాత్ర ఇబ్రహీంపట్నంలో మంగళవారం జరిగింది. ఆయన అనారోగ్యంతో కుమార్తె ఇంటి వద్ద మృతి చెందారు. భౌతిక కాయాన్ని సిపిఎం నాయకులు కళ్ళం వెంకటేశ్వరరావు, మల్లంపల్లి ఆంజనేయులు, కైలె ఏసుదాసు, కళ్ళం రాంబాబు సందర్శించి నివాళులర్పించారు. దాసి బాబురావు పూలు చల్లారు. శ్మశాన వాటిక వరకు అంతిమయాత్ర అశ్రు నైనాల మధ్య జరిగింది. సిపిఎం జిల్లా కార్యదర్శి వై.నరసింహారావు మాట్లాడుతూ చలపతిరావు అత్యంత నిజాయితీ పరునిగా ప్రజల మన్ననలు చూరగొన్నారన్నారు. సిపిఎం ముస్తాబాద గ్రామ కార్యదర్శిగా దీర్ఘ కాలం పని చేశారన్నారు. ముస్తాబాదలో సిపిఎం ఆధ్వర్యంలో పేదల సమస్యలపై జరిగిన పోరాటాలన్నింటిలోనూ చురుకైన పాత్ర నిర్వహించారని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు అనుమోలు వెంకటేశ్వరరావు, బొడ్డు బాలశౌరి, అవుతు వెంకటరెడ్డి,

అంతిమయాత్రలో పాల్గొన్న సిపిఎం నాయకులు

తోటకూర సాంబయ్య, నాగలక్ష్మి, టిడిపి నాయకులు ఈశ్వరరావు, పాలడుగు మల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు.

పోస్టరు ఆవిష్కరణ

ప్రజాశక్తి-చల్లపల్లి

మండల పరిధిలోని నడకుదురులో మంగళవారం జయహో బీసీ గోడ పత్రికను జెడ్పీటీసీ రాజులపాటి కళ్యాణి, జిల్లా బీసీ సంఘం అధ్యక్షులు రాజులపాటి శివప్రసాద్ సంయుక్తంగా ఆవిష్కరించారు. ముందుగా వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. విజయవాడ ఇందిరా గాంధీ స్టేడియంలో జరగబోయే జయహో బీసీ సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నడకుదురు గ్రామ బీసీ సంఘం నాయకులు జంపాన అంకమ్మ, పీతా బాబూరావు, రాజులపాటి నాగబాబు, కూరగాయల చిన్నోడు, జంపాన వెంకటేశ్వరరావు (పెద్దోడు), ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనార్టీ ఐక్యవేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పఠాన్ కరీముల్లా ఖాన్, మెండు వీరబాబు, రాజులపాటి భద్రి, జంపాన బాబు తదితరులు పాల్గొన్నారు.

పోస్టర్లను ఆవిష్కరిస్తున్న బిసి సంఘం నాయకులు

నేటి నుంచి పైడమ్మ జాతర మహోత్సవాలు

ప్రజాశక్తి-పెడన

పెడనలోని శ్రీ పైడమ్మ తల్లి జాతర మహోత్సవాలు బుధవారం నుంచి ఈనెల 17వ తారీకు వరకు జరగనున్నాయనిఈవో పి మోహన్ రావు తెలిపారు. 11 రోజులపాటు జరిగే ఈ జాతర మహోత్సవాల్లో 5,9,11వ రోజులకు విశిష్ట ప్రాధాన్యత ఉందని పేర్కొన్నారు. ఈ జాతర ఉత్సవాలకు ఏటేటా దూర ప్రాంతాల నుంచి కూడా లక్షల సంఖ్యలో భక్తులు పాల్గొని మొక్కు బడులను చెల్లించుకుంటారని వివరించారు. యాత్రికులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఏర్పాట్లను చేసినట్లు తెలిపారు. జాతర మహోత్సవాల సందర్భంగా అమ్మవారి ఆలయం చుట్టూ విద్యుత్ దీపాలతో అత్యంత వైభవంగా అలంకరించామని తెలిపారు.

ఆలయాన్ని విద్యుద్దీపాలతో అలంకరించిన దృశ్యం

కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు

కలక్టరేట్,(కృష్ణా) : జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా మంగళవారం కలెక్టరేట్లో వివిధ సెక్షన్లు ఆకస్మిక తనిఖీ చేశారు. తొలుత కలెక్టరేట్ మొదటి అంతస్తులో పరిపాలన విభాగం, మెజిస్ట్రీరియల్ సెక్షన్, ల్యాండ్స్ సెక్షన్లు సందర్శించిన కలెక్టర్ ఆయా సెక్షన్లలో పని చేస్తున్న సిబ్బంది హాజరు పరిశీలించి వారు ఏయే

పరిశీలిస్తున్న కలెక్టర్ పి.రంజిత్‌భాషా

విభాగాలను చూస్తున్నది అడిగి తెలుసుకున్నారు.అనంతరం కోఆర్డినేషన్ సెక్షన్ కలెక్టర్ సందర్శించి సిబ్బంది వివరాలు అడిగి తెలుసుకున్నారు. కోఆర్డినేషన్ సెక్షన్లో భాగమైన ఎన్నికల విభాగంలో పని చేస్తున్న సిబ్బంది వారి సబ్జెక్టులు గురించి ఆరా తీశారు. పెండింగ్ లేకుండా బాగా పని చేయాలని కలెక్టరు సూచించారు. ఇదే విభాగంలో భాగమైన స్పందన విభాగంలో సెక్షను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. గత 6 మాసాల రీ ఓపెన్ కేసుల నివేదిక సమర్పించాలన్నారు.డిఆర్వో ఎం. వెంకటేశ్వర్లు, కలెక్టరేట్ ఎవో జీ.వి. ప్రసాద్ కలెక్టరు వెంట ఉన్నారు. వివిధ సెక్ష న్ల సూపరింటెండెంట్లు హరనాద్, రాధిక, రజనీ కుమారి, బేగం తమ తమ సెక్షన్లలో ఉద్యోగుల వివరాలు కలెక్టరుకు వివరించారు.

వీరవల్లి విద్యార్థిని ప్రతిభ

హనుమాన్ జంక్షన్ : మండలంలోని మానవతా స్వచ్ఛంధ సంస్థ ఆధ్వర్యంలో వీరవల్లి విద్యార్థిని రెండో బహుమతిగా రూ.800 నగదు బహు మతి పొందారని స్కూల్ ప్రధాన ఉపాధ్యాయురాలు నిర్మల తెలిపారు. ప్రపంచ సాయిల్ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ పోటీ నిర్వహించినట్లుగా పేర్కొన్నారు.

భోజనం ప్లేట్లు వితరణ'

ప్రజాశక్తి పెడన

పెడన శ్రీ బొడ్డు నాగయ్య ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అధ్యాపకులు ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న వందమంది విద్యార్థులకు వందరోజుల ఉచిత మధ్యాహ్న భోజనం దాతల సహాయ సహకారాలతో లైబ్రరీ సైన్స్ అధ్యాపకులు పేరిశెట్టి నాగరవి నిరంతరం పర్యవేక్షణ చేస్తున్నారు. మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ మచిలీపట్నం వారి తరఫున ముఖ్య అతిథిగా మద్ది వాసుదేవ బాలగంగాధర్ తిలక్, పేరిశెట్టి నాగరవి రూ.20వేలు అందజేశారు. అశోక్ కుమార్ ఒకరోజు విద్యార్థులకు భోజన ఏర్పాట్లు చేస్తానని హామీ ఇచ్చారు. మద్ది వాసుదేవ బాలగంగాధర్ తిలక్‌ను అధ్యాపకులు ,పేరిశెట్టి నాగరవి రామారావు,నిరంజన్ తదితరులు ఘనంగా సన్మానించారు. పరసా కృష్ణవేణిని వక్తలు,విద్యార్థులు, అధ్యాపకులు అభినందించారు. ఈకార్యక్రమంలో మానవతా సంస్థ మచిలీపట్నం అధ్యక్షుడు పుల్లి రంగారావు ,సభ్యులు గిరి ,అశోక్ కుమార్, బాబాజీ పాల్గొన్నగా ,కళాశాల అధ్యాపకులు పేరిశెట్టి నాగరవి ,రామారావు, నిరంజన్ ,సైదా ,శ్రీనుబాబు ,రూపానాగశ్రీ ,గంగాధర్ , రాజ్యలక్ష్మి ,విజయ్ ,రవికుమార్, రాజ్యలక్ష్మి ,మధులత ,ఆనంద్ ,ఉదయభాస్కర్ , శ్రీహర్ష ,కనకదుర్గ కృష్ణవేణి, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎట్టకేలకు దారి ఏర్పాటు

ప్రజాశక్తి-చల్లపల్లి

ఇటీవల తెలుగుదేశం పార్టీ, వైసిపి నాయకుల మధ్య వివాదాస్పదంగా మారిన గాంధీ మహాత్ముని విగ్రహం వద్ద దారి విషయం ఎట్టకేలకు సర్దు మణిగింది. మంగళవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఫ్యామిలీ ఫిజీషియన్ సెంటర్‌కు వెళ్ళేందుకు సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి, కార్యదర్శి పి.సుకుమార్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ సుధాకర్ బాగు చేయించారు. 104 వాహనం పాఠశాలలో నుంచి వెల్నెస్ సెంటర్ నడుస్తున్న తరగతి గదుల వరకు వెళ్లేలా దారి ఏర్పాటు ఏర్పాటు చేశారు.

మహిళలకు చట్టాలపై అవగాహన ఉండాలి : కలెక్టర్

ప్రజాశక్తి-వన్‌టౌన్: పని ప్రదేశాలలో మహిళల లైంగిక వేధింపు నివారణ, నిషేధం దిద్దుబాటు-2013 (ఇన్సైట్స్ ఆన్ ప్రొటెక్షన్ ఆఫ్ ఉమెన్ యట్ వర్క్ ప్లేస్) అంశంపై మంగళవారం స్థానిక కొత్తపేటలోని కాకరపర్తి భావనారాయణ కళాశాలలో నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ డిల్లీరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహిళలు పనిచేస్తున్న కార్యాలయాలలో లైంగిక వేధింపుల నుండి రక్షణ కల్పించేందుకు మహిళా లైంగిక వేధింపు నిరోధక రక్షణ చట్టం-2013 ను ప్రత్యేకంగా రూపొందించడం జరిగిందన్నారు. ఈ చట్టంపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. అన్ని ప్రభుత్వ ప్రైవేట్ సంస్థలు ఈ చట్టాన్ని కచ్చితంగా అమలు చేయాలన్నారు. ఆయా సంస్థల్లో లైంగిక వేధింపులపై వచ్చే ఫిర్యాధులపై కఠినంగా వ్యవహరించాలన్నారు. నానాటికి విస్తరిస్తున్న సాంకేతిక విప్లవంతో యువత చెడు మార్గంలో పయనించడం బాధాకరమన్నారు. డేటింగు, రిలేషన్‌షిప్, ప్రత్యేక యాప్ రావడం ద్వారా యువత భానిసలు కావడం దురదష్టకరమన్నారు. నేటి ఆధునిక యుగంలో మహిళలపై చిన్న చూపు చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సష్టికి మహిళ మూలమని ఆ మహిళను గౌరవించాల్సిన భాధ్యత అందరిపైనా ఉందన్నారు. దేశంలో ఎక్కడ లేని విధంగా మన రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి దిశా యాప్ ద్వారా మహిళలకు రక్షణ కల్పిస్తున్నారన్నారు. నాగరికత వల్ల నేటి సమాజంలో అనేక మార్పులు చోటు చేసుకున్నాయని యువత చెడు మార్గంలో పయనిస్తూ అమాయక మహిళలను ముఖ్యంగా పేదవారిని లక్ష్యం చేసుకుని డబ్బు ఆశ చూపి మోసగిస్తున్నారన్నారు. ఇటువంటి వారిపై అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ విద్యార్థులను కోరారు. ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా మన దేశంలో పటిష్టమైన వివాహా, కుటుంబ వ్యవస్థ ఉందని అన్నారు. మహిళలు పనిచేస్తున్న ప్రదేశాలలో లైంగిక వేధింపులకు వ్యతిరేకంగా మహిళలకు రక్షణ కల్పించే విధంగా చట్టం రూపొందించడం జరిగిందని, ఈ చట్ట ప్రకారం సంబంధిత నేరం చేసిన వ్యక్తికి మూడు సంవత్సరాల వరకు జైలు శిక్ష జరిమానా విధించడం జరుగుతుందని అన్నారు. ఆ చట్టాన్ని ఆయా ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలు మరింత పకడ్బందిగా అమలుచేసి కఠిన శిక్షలు విధిస్తే సమాజంలో భయం కలుగు తుందని కలెక్టర్ డిల్లీరావు అన్నారు. స్త్రీ శిశు సంక్షేమ జిల్లా అధికారి ఉమాదేవి మాట్లాడుతూ మహిళాల ఆర్థిక సాధికారిత, బాల్య వివాహ నిర్మూలన, మహిళా చట్టాలు హక్కులపై ప్రతి ఒక్కరూ అవగాహన కల్పించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యంగా ఏ మహిళ అయితే హింసను ఎదుర్కొంటున్నారో నిర్భయంగా ముందుకు వచ్చి మహిళల రక్షణకు నిర్దేశించిన చైల్డ్ లైన్ 1098, ఉమెన్ హెల్ప్ లైన్ 181, పోలీస్ 100/112, వంటి హెల్ప్ లైన్లను సంప్రదించడం ద్వారా రక్షణ పొందాలని కోరారు. అవగాహన కార్యక్రమంలో మార్పు సంస్థ డైరెక్టర్ సూయజ్, కళాశాల సైకాలజిస్ట్ దేవిరెడ్డి కళ్యాణి, కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ టి శ్రీనివాస్, కళాశాల ప్రిన్సిపల్ డా. వి నారాయణరావు, లెక్చరర్ వి. శైలజ, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డిల్లీరావు

కెవిఆర్‌లో మహిళా కబడ్డీ పోటీలు ప్రారంభం

ప్రజాశక్తి-నందిగామ: నందిగామ కాకాని వెంకటరత్నం కళాశాల లో మంగళవారం ఉదయం నుంచి కష్ణా విశ్వ విద్యాలయం అంతర కళాశాలల మహిళా కబడ్డీ పోటీలు ప్రారంభమైనాయి. ఉదయం 10: 30ని లకు కళాశాలలో జరిగిన ప్రారంభ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన కష్ణాజిల్లా స్థానిక సంస్థల యం యల్ సి మొండితోక అరుణకుమార్ క్రీడా కారులకు శుభా కాంక్షలు తెలియజేసి పోటీలను ప్రారభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశ్చిమ కష్ణా జిల్లా లో ఎంతో ప్రతిష్ఠాత్మకమైన కళాశాల గా పేరు తెచ్చుకున్న కెవిఆర్ కళాశాల లో ఈ పోటీలు జరగడం ముదావహం అని, కళాశాలకు ఏటువంటి అవసరం వచ్చినా తాను ఆదు కోవడానికి ముందు ఉంటానని స్పష్టం చేశారు. ఎంతో మంది ఉత్తమ క్రీడా కారులను తయారు చేసిన ఘనత ఈ కళాశాల కే దక్కుతుందని కొనియాడారు. కళాశాల యాజమన్య కమిటీ అధ్యక్షుడు వై బాబురావు ,ఉపాధ్యక్షులు శ్రీ గుప్తా , క్రీడా కారులకు శుభా కాంక్షలు తెలియజేశారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి రాయప్ప మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు పలు క్రీడలలో నైపుణ్యం సాధించాలని కోరారు. కళాశాల వ్యాయామశాఖ అధిపతి ఈ పోటీలకు ఆర్గనైజింగ్ సెక్రటరీ డా. వాసిరెడ్డి నాగేశ్వరరావు మాట్లాడుతూ మొత్తం 12 జట్లు ఈ పోటీలలో తలపడనున్నాయనితెలిపారు . సాయంత్రం వరకు నాలుగు జట్లు ఎజి %డ% ఎస్ జి కళాశాల ఉవ్వురు, ఎస్జిఎస్ కళాశాల జగ్గయ్య పేట, వికాస్ కళాశాల నున్న, ఎస్వీఎల్ కళాశాల అవనిగడ్డ కళాశాలలు లీగ్ దశ లోకి వచ్చి నట్లు తెలిపారు.

టెన్త్ విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ

ప్రజాశక్తి-తిరువూరు: యుటిఎఫ్ సౌజన్యంతో ప్రచురింప బడిన పదవ తరగతి స్టడీ మెటీరియల్ ను స్థానిక జిల్లా పరిషత్ బాలికోన్నత పా ఠశాలలో మంగళవారం బాలికలకు పంపిణీ చేశారు. కాపు సంఘ అధ్యక్షు లు రాంబాబు, హన్స ఆర్థోపెడిక్ ఆసు పత్రి డాక్టర్ చంద్రశేఖరెడ్డి సతీమణి డాక్టర్ శతిరెడ్డి వితరణతో ఈమెటీరి యల్ ఉచితంగా పంపిణీ చేసినట్లు ప్రధానోపాధ్యాయిని నాగకుమారి తెలి పారు. విద్యార్థినులు స్టడీ మెటీరియల్ ఉపయోగించుకొని ఉత్తమ స్థానం సా ధించి ఉన్నతులుగా ఎదగాలని పెద్దలు దాతలు పేర్కొంటు మరిన్ని సేవా కార్య క్రమాలకు తమవంతు సాయం చేస్తా మని చెప్పారు. ఈకార్యక్రమంలో కాపు సంఘం నాయకులు పసుపులేటి వెంకయ్య, ఉయ్యూరు జయప్రకాష్, వరల క్ష్మి, యుటిఎఫ్ ప్రధాన కార్యదర్శి ఎన్. వెంకటేశ్వర్లు, జిల్లా కౌన్సిల్ సభ్యురాలు ఇవి భరతకుమారి, మోదుగుసుధాకర్, ఏసుపాదం, ఏడుకొండలు, జయశ్రీ తదితరులు పాల్గొన్నారు.

జూడో పోటీల్లో అలేఖ్యకు ద్వితీయ స్థానం

ప్రజాశక్తి-వన్‌టౌన్: కాకినాడ పి.ఆర్ గవర్నమెంట్ కళాశాలలో డిసెంబర్ 3,4 తేదిలలో నిర్వహించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్థాయి జూడో చాంపియన్ షిప్ కాంపీటీషన్స్-2022 పోటీలలో విజయవాడ పొట్టి శ్రీరాములు చలువాది మల్లిఖార్జునరావు ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థిని తన సత్తాను చాటుకొని కళాశాల గౌరవాన్ని చాటి చెప్పింది. ఇసిఇ విభాగం ద్వీతీయ సంవత్సరం విద్యార్థినీ కష్ణవరపు అలేఖ్య రాష్ట్ర స్థాయిలో (-78 వెయిట్ కేటగిరిలో) ద్వితీయ స్థానం కైవసం చేసుకుంది. ఈ సందర్భంగా కళాశాలలో మంగళవారం విద్యార్థినిని అభినందన కార్యక్రమం నిర్వహించారు. అలేఖ్యను కళాశాల యాజమాన్యం, సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ పి.లక్షణస్వామి, ప్రిన్సిపాల్ డాక్టరు జె.లక్ష్మినారాయణ, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.పతాంజలి శాస్త్రి , కళాశాల ప్లేస్‌మెంట్ డైరెక్టర్ యస్.మణికంఠ, ఫిజికల్ డైరెక్టర్ యం.వికట్ జాన్సన్ తదితరులు అభినందించారు.

7న అజూనీ బయోటెక్ ప్రారంభం

ప్రజాశక్తి-విజయవాడఅర్బన్: జంతు ఆరోగ్య పరిరక్షణ, జంతువుల దాణా సప్లిమెంట్లలో ఒకటైన అజూనీ బయోటెక్ సంస్థ 29.01 కోట్ల రైట్స్ ఇష్యును ప్రారంభించనుందని సంస్కథ మేనేజింగ్ డైరెక్టర్ జస్వంత్ సింగ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈఇష్యు ద్వారా సమీకరించిన నిధులు వర్కింగ్ క్యాపిటల్ అవసరాలను తీర్చడానికి, కంపెనీ విస్తరణ, ప్రణాళికలను సాధించడానికి తోడ్పడతుందని తెలిపారు. ఈనెల 7వ తేదీన ప్రారంభమవుతుందని తెలతిపారు. సంస్థ సరికొత్త ఉత్పత్తులను ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నామని తెలిపారు. అంతేకాకుండా కొత్త ప్రాంతాలకు కూడా విస్తరించేందుకు ఇప్పటికే ప్రణాళికలను సిద్ధం చేసినట్లు తెలిపారు.

రిలయన్స్ ట్రెండ్స్‌లో ప్రత్యేక ఆఫర్లు

ప్రజాశక్తి-విజయవాడఅర్బన్: రిలయన్స్ ట్రెండ్స్ స్టోర్లను విస్తరించే దిశగా ప్రయత్నాలు చేస్తున్నట్లు సంస్థ ప్రతినిధి ఆర్,కె. కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. రానున్న పండుగల సందర్భంగా వినియోగదారులకు ఆఫర్లు అందించేందుకుగాను ఎన్‌టిఆర్ జిల్లాలో విస్తరణ చేస్తున్నామని ఇందులో భాగంగానే తొలుత కంచికచర్ల పట్టణంలో ప్రారంభించినట్లు తెలిపారు. త్వరలో మరిన్ని ప్రాంతాలలో విస్తరించనున్నట్లు తెలిపారు. ఉమెన్స్‌వేర్, మెన్స్‌వేర్, కిడ్స్ వేర్చ ఫ్యాషన్ యాక్ససరీస్ ఉన్నాయని తెలిపారు. ప్రారంభోత్సవ ఆఫర్ల కింద రూ.3,999 షాపింగ్ చేస్తే రూ.199కే బహుమతి అందించనున్నట్లు తెలిపారు.

వైభవంగా శ్రీ వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు: మండలంలోని డోకిపర్రు మహాక్షేత్రంలోని శ్రీ భూ సమేత శ్రీ వేంకటేశ్వరస్వామి దేవస్థానంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి సప్తమ వార్షిక సాలకట్ల బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. ఈ ఉత్సవాలను పురస్కరించుకుని మంగళవారం ధ్వజారోహణ కార్యక్రమం వేడుకగా జరిగింది. వేదపండితుల మంత్రోచ్చారణ మధ్య 8.05 నుంచి ధ్వజారోహణ కార్యక్రమాన్ని వేదపండితులు నిర్వహించారు. ఆలయ వ్యవస్థాపక ధర్మకర్తలు పీ వీ కృష్ణారెడ్డి, సుధారెడ్డిల పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు పీ.వీరారెడ్డి, విజయలక్ష్మి, కొమ్మారెడ్డి బాపిరెడ్డి, విజయభాస్కరమ్మ దంపతులు పాల్గొన్నారు. ధ్వజారోహణలో భాగంగా గరుత్మంతుడి రూపాన్ని ఆలయ ధ్వజస్తంభానికి ఆరోహణం చేశారు. ఈ సందర్భంగా ధ్వజారోహణ విశిష్టతను వేదపండితులు వివరించారు. శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఉత్సవ విగ్రహాన్ని సూర్యప్రభ వాహనంలో తొలుత ఆలయ మండపానికి తీసుకొచ్చారు. భక్తుల దర్శన అనంతరం శ్రీ వెంకటేశ్వర స్వామి వారు డోకిపర్రు గ్రామంలో శేష, హంస వాహనాల్లో విహరించి భక్తులను అలరించారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం గజవాహనోత్సవం, విశేష తిరుమంజనం, రథోత్సవం, ఊంజల సేవ, గరుడోత్సవం, ఆస్థానం, ఏకాంత సేవలు ఉంటాయని నిర్వాహకులు తెలిపారు.

పల్లగిరిలో 'ఇదేం ఖర్మ'

ప్రజాశక్తి-నందిగామ: నందిగామ మండలం పల్లగిరి గ్రామంలో సోమవారం రాత్రి రాష్ట్రానికి ఇదేం ఖర్మ కార్యక్రమం టిడిపి నాయకులు పాల్గొని ప్రజలు చైతన్యం చేశారు. మాజీ ఎంఎల్ఏ తంగిరాల సౌమ్య పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రంలో పులివెందుల రాజ్యంగం నడుస్తుందని విమర్శించారు. ప్రజా సమస్యలను విస్మరించారని, అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నాడరని వైసిపి నాయకులపై ఆగ్రహం వ్యక్తం చేశారు.టిడిపి నందిగామ మండల అధ్యక్షులు వీరంకి వీరాస్వామి, పల్లగిరి గ్రామ మాజీ సర్పంచ్ వేల్పుల బిక్షాలు పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి-తిరువూరు: విశ్వ బ్రాహ్మణ సంఘం తిరువూరు మండల నూతన కమిటీని సంఘ నాయకులు, కార్యకర్తలు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. స్థానిక అక్షర్ జూనియర్ కళాశాలలో మంగళవారం సంఘ స మావేశం జరిగింది. ఈ సందర్భంగా విశ్వబ్రాహ్మణ సంఘం తిరువూరు మండల అధ్యక్షుడుగా చామర్తి రాంబాబు, ప్రధాన కార్యదర్శిగా పి.వి.వి జి.బ్రహ్మాచారి ని ఎన్నుకున్నారు. ఈకార్యక్ర మంలో, రామడుగ శ్రీనివాసరావు, అరి గే రాజా దనుంజయ, ఆర్ఆర్ కె.చారి, తూము సూరిబాబు, రేపాక రఘునం దన్, కూరేళ్ల సత్యనారాయణ ఎన్నికయ్యారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.